


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 09-01-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 117 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సిఎం
- అగ్రిగేట్ కూలింగ్ ప్లాంట్ ప్రారంభం
- ప్రజలను రెచ్చగొట్టేందుకే కాంగ్రెస్ పాదయాత్ర
- గోదావరి, పెన్నా నదుల అనుసంధానం పూర్తిచేస్తాం

ముఖ్యమంత్రి చంద్రబాబు



పోలవరం: రాష్ట్రంలో నదులు అనుసంధానం చేపట్టి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గోదావరి, పెన్నా, నాగావళి, వంశధార నదులు అనుసంధానం వల్ల రాష్ట్రానికి సాగు, తాగునీటి కొరత తీరడమే కాకుండా పరిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. సోమవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఆయన పనుల ప్రగతిని పరిశీలించారు. అగ్రిగేట్ కూలింగ్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఎగువ కాపర్ డ్యామ్ జట్ గ్రౌటింగ్ పనులకు పూజలు నిర్వహించారు. స్పిల్‌వే, ఎగువ కాపర్ డ్యామ్, డయాఫ్రం వాల్, గేట్ల తయారీ పనులను పరిశీలించారు. పనుల ప్రగతిని ఇంజనీర్లను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ, వైకాపా పోలవరం ప్రాజెక్టును అడ్డుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలను రెచ్చగొట్టే ధోరణితోనే కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర చేపట్టిందని ఆరోపించారు. ప్రస్తుతం ప్రాజెక్టు వద్ద పనులు వేగం పుంజుకున్నాయని తెలిపారు. కొత్త అగ్రిగేటర్ కూలింగ్ ప్లాంట్ వల్ల రోజుకు 5000 వేల క్యూబిక్‌మీటర్ల కాంక్రీట్ పనులు చేయడానికి వీలవుతుందని వెల్లడించారు. ఈ ప్లాంట్ వల్ల స్పిల్‌వే, స్పిల్ ఛానల్ పనులు పుంజుకుంటాయన్నారు. డయాఫ్రం వాల్ పనులు అనుకున్న లక్ష్యం మేరకు సాగుతున్నాయని తెలియజేశారు. రాష్ట్రంలో 29 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి లక్ష్యం నిర్దేశించుకోగా... ఇప్పటికి 9 ప్రాజెక్టులు పూర్తి చేశామని, మరో 8 ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. గోదావరి, పెన్నా నదుల అనుసంధానం 5 ఫేజ్‌ల ద్వారా పూర్తి చేస్తామని.. దీనివల్ల రాష్ట్రం సుభిక్షం అవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

### మరో అద్భుత ప్రయోగానికి
## సిద్ధమవుతున్న ఇస్రో

బెంగళూరు: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో అద్భుత ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఈనెల 12న 31 ఉపగ్రహాలను నింగిలోకి పంపేందుకు సర్వం సిద్ధం చేసింది. వీటిలో ఎర్త్ అబ్జర్వేషన్ స్పేస్‌క్రాఫ్ట్ కార్టోశాట్ కూడా ఉంది. ఇస్రో పంపించనున్న 31 ఉపగ్రహాల్లో 28 అమెరికావి కాగా, ఐదు ఇతర దేశాలకు చెందిన ఉపగ్రహాలు. జనవరి 12 ఉదయం 9:30 గంటలకు శ్రీహరికోటలోని ప్రయోగ కేంద్రం నుంచి వీటిని నింగిలోకి పంపనున్నట్టు ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) పబ్లిక్ రిలేషన్స్ డైరెక్టర్ దేవి ప్రసాద్ కార్నిక్ తెలిపారు. జనవరి 10న కౌంట్‌డౌన్ మొదలవుతుందని చెప్పారు. గతేడాది ఆగస్టు 31న నిర్వహించిన 8వ నేవిగేషన్ ఉపగ్రహ ప్రయోగం విఫలమైన తర్వాత మళ్లీ ప్రయోగం చేపట్టడం ఇదే తొలిసారి. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్‌వీ-సి40) రాకెట్ ఈ ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టనుంది.




## ఏప్రిల్ 22 నుంచి 25 వరకు ఏపీ ఎంసెట్



తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో వివిధ వృత్తి విద్యా కోర్సుల ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు సోమవారం వెల్లడించారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎంసెట్ ఇంజనీరింగ్ పరీక్ష ఏప్రిల్ 22 నుంచి 25 వరకు, ఎంసెట్ మెడిసిన్ పరీక్ష ఏప్రిల్ 26న నిర్వహించనున్నట్లు తెలిపారు. ఐసెట్ మే 2న, ఈ సెట్ మే 3న, పీఈ సెట్ మే 4న నిర్వహించనున్నారు.

ఎంసెట్ ఇంజినీ రింగ్‌ను కాకినాడ జేఎన్‌టీయూ, ఐసెట్‌ను ఎస్వీ యూనివర్సిటీ, ఈసెట్‌ను జేఎన్‌టీయూ అనంతపురం, పీఈ సెట్‌ను ఏఎన్‌యూ నిర్వహిస్తుందని మంత్రి తెలిపారు. అన్ని పరీక్షలు ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తామని, ఫలితాలను వారంలోపే విడుదల చేస్తామని స్పష్టం చేశారు.

### ఆవిష్కరణలు చేయగలిగే సత్తా
## భారతీయ యువతకు ఉంది
### మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. ఐటీ రంగంలో మూడేళ్లలోనే లక్ష వరకు ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు వచ్చాయని తెలిపారు. సోమవారం (జనవరి 8) ఆయన కరీంనగర్‌లో ఐటీ టవర్‌కు శంకుస్థాపన చేశారు. రూ. 25 కోట్లతో ఏర్పాటు చేయనున్న ఈ ఐటీ టవర్‌ను దిగువ మానేరు జలాశయం పరిధిలోని ఉజ్వల పార్క్ వద్ద నిర్మించనున్నారు. ఇందులో కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి 6 సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ టవర్ నిర్మాణాన్ని 9 నెలల్లో పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఆర్థిక వృద్ధిరేటులో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా ఎదిగిందని, మూడున్నరేళ్లలోనే సులభతర వాణిజ్య రాష్ట్రాల్లో తొలిస్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. రాష్ట్ర

తరువాయి 2లో

## ఏపీకి ప్రత్యేక హోదా చర్చలోనే లేదు
### : ఎంపీ హరిబాబు



విశాఖపట్నం : ఏపీకి ప్రత్యేక హోదా చర్చలోనే లేదని విశాఖ బీజేపీ ఎంపీ హరిబాబు స్పష్టం చేశారు. హోదాకు ఏ మాత్రం తగ్గకుండా ప్రత్యేక ప్యాకేజీ ఉంటుందని అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక రైల్వే జోన్ కేంద్ర పరిశీలనలో ఉందని, దానిపై త్వరలోనే నిర్ణయం వెలువడే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకారం రాష్ట్రానికి ఏ విధంగా

తరువాయి 2లో

### వైభవంగా ముగిసిన
## యానాం ప్రజా ఉత్సవాలు

### ప్రజల సంతోషం కోసమే ఉత్సవాలు
### - మంత్రి మల్లాడి
### ఉర్రూతలూగించిన సాంస్కృతిక కార్యక్రమాలు




యానాం : ప్రజలు సుఖసంతోషాలకోసం ప్రతిఏటా యానాం ప్రజా ఉత్సవాలు, ఫలపుష్ప ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని పుదుచ్చేరి పర్యాటక, ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక జిఎంసి బాలయోగి క్రీడామైదానంలో పుదుచ్చేరి పర్యాటకశాఖ, యానాం వ్యవశాయ శాఖలు సంయుక్తంగా మూడు రోజులపాటు నిర్వహించిన 16వ యానాం ప్రజాఉత్సవాలు 19వ ఫలపుష్ప ప్రదర్శన ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రదర్శనలో

తరువాయి 2లో



## అంగరంగ వైభవంగా అహోరాత్ర శ్రీ రామరక్ష స్తోత్ర పారాయణము



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి ప్రాంగణంలో హిందూ ధర్మ ప్రచారం లో భాగంగా మన సనాతన సంస్కృతీ సాంప్రదాయాలను మన ముందు తరాలకు అందించాలనే ధృఢ సంకల్పంతో ప్రతీ గురు వారం ఏవిధమైన దక్షిణ తీసుకోకుండా అన్నవరం దేవస్థానం లో ఉన్న కొద్ది మంది అర్చకులు పురోహితులు కలిసి 30 మంది అడిగిన వారి ఇంటికి వెళ్లి ద్వాదశ జ్యోతులతో శ్రీ రామ రక్ష స్తోత్ర పారాయణ చేస్తూ 650 వారములు పూర్తి చేసుకున్న సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామివారి సన్నిధిలో అహోరాత్ర శ్రీ రామ రక్ష స్తోత్ర పారాయణ (ఏకాహం ) కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విఘ్నేశ్వర పూజ రాములవారి ఉత్సవ విగ్రహాల కు అభిషేకం నిర్వహించి అనంతరం మధ్యాహ్నాశీ కోలాటాలు మంగళ వాయిద్యాల నడుమ అశేష భక్త జన రామనామ స్మరణ లతో గ్రామోత్సవం నిర్వహించారు.

అన్నవరం రామరక్ష పారాయణ బృందం ద్వారా స్ఫూర్తి పొందిన ప్రతినెలా రామారక్ష పారాయణ చేస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగస్తులు మరియు చీడిగ గ్రామస్తులు సుమారు 150 మంది ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. అధిక సంఖ్యలో గ్రామస్తులు పురోహితులు అర్చకులు పాల్గొని కార్యక్రమాన్ని ఆద్యంతం భక్తిరస భరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇంత విశేష స్పందన రావడానికి విశేష కృషి చేసిన అన్నవరం రామ రక్ష బృంద సభ్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం



యానాం : స్థానిక కనకాలపేట ఆది ఆంధ్ర పేటలో అంబేద్కర్ విగ్రహం చుట్టూ చేపట్టిన అభివృద్ధి పనులను పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ప్రారంభించారు. సోమవారం సాయంత్రం ఆదిఆంధ్రపేటలో ఆది ద్రావిడశాఖ ద్వారా సుమారు రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించి ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ చేసిన సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే అంబేద్కర్ ఆలోచన విధానాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ పాటుపడాలన్నారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ విధానాన్ని నేటి ప్రభుత్వాలు తూట్లు పొడించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఇది ఎంతమాత్రం తగదన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికోసం పేదలకు రిజర్వేషన్లు అందాలని రాజ్యంగంతో పొందుపరిస్తే నేడు ఉన్నత వర్గాలవారికి రిజర్వేషన్లు కల్పించడానికి నేటి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని వీటిని ప్రతిఒక్కరూ ప్రతిఘటించాలన్నారు. వివక్షతకు గురైన పేదలకు అంబేద్కర్ రిజర్వేషన్లు ఇస్తే 50 శాతం మించి ఉండకూడదని రాజ్యాంగంలో పొందుపరిచినా వాటిని అధిగమించేందుకు ప్రభుత్వాలు ప్రయత్నించడం ఘోరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజిని, మునిసిపల్ మాజీ చైర్మన్ జి. చంద్రరావు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అలాగే కనకాలపేట కల్యాణమండపం వద్ద రూ. 10 లక్షలతో చేపట్టిన అభివృద్ధిపనులు చేపట్టారు.

మొదటి పేజీ తరువాయి

## ఆవిష్కరణలు చేయగలిగే సత్తా భారతీయ యువతకు ఉంది

ఆవిర్భావం నాటికి ఉన్న ఐటీ ఉత్పత్తులను అయిదేళ్లలో రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. మూడున్నరేళ్లలోనే దానికి దగ్గరగా వస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రూ. 56 వేల కోట్ల ఐటీ ఎగుమతులు ఉండగా.. గతేడాది అది రూ. 87 వేల కోట్లకు చేరింది. తెలంగాణ యువతకు ఐటీలో శిక్షణ ఇచ్చేందుకు వరంగల్, ఖమ్మం, కరీంనగర్‌లో ఐటీ టవర్లను నిర్మిస్తున్నాం అని కేటీఆర్ అన్నారు.

ప్రస్తుతం దేశంలో 65 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే ఉన్నారని, ప్రపంచంతో పోటీ పడే పౌరులుగా యువత తయారు కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. మనం ఇప్పుడు వాడుతున్న వాట్సాప్, ఫేస్‌బుక్‌లో ఎవరో ఒక సాధారణ వ్యక్తుల ఆవిష్కరణే. సామాన్య వ్యక్తుల ఆవిష్కరణలు ప్రపంచవ్యాప్తమయ్యాయి. అలాంటి ఆవిష్కరణలు చేయగలిగే సత్తా భారతీయ యువతకు కూడా ఉంది అని కేటీఆర్ అన్నారు.

యువత ఉన్నతమైన, నవీన ఆవిష్కరణలు చేయాలని కేటీఆర్ సూచించారు. ఉద్యోగాలు ఆశించేవారిగా కాకుండా.. ఉద్యోగాలు కల్పించేలా యువత ఎదగాలన్నారు. కరీంనగర్ ఐటీ పార్క్ ద్వారా వెయ్యి ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. నగరంలో త్వరలోనే టాస్క్ కేంద్రాన్ని నెలకొల్పుతామని ప్రకటించారు. ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్‌తో కలిసి కేటీఆర్.. సిరిసిల్ల జిల్లాలోని పెద్దూరులో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. డబుల్ బెడ్‌రూం పథకం నిరంతరం కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## ఏపీకి ప్రత్యేక హోదా చర్చలోనే లేదు

సహాయం చేయాలని నిర్ణయం జరిగిందో.. అందులో ప్రత్యేక హోదా ఉంటే, రాష్ట్రానికి ఏ విధమైన ఆర్థిక వెసులుబాటు ఉండేదో.. అది లెక్కించి, దానికి ఒక్క రూపాయి కూడా తగ్గకుండా కేంద్రం ఆర్థిక సహాయం చేయాలనే నిర్ణయం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయాన్ని ఇవ్వాలని తాము కోరామని, ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీని కూడా కలిశామని హరిబాబు స్పష్టం చేశారు.

# వైభవంగా ముగిసిన యానాం ప్రజా ఉత్సవాలు





మొదటి పేజీ తరువాయి

పెరటతోటలను పెంపకం చేసిన రైతులకు గృహ యజమానులకు బహుమతులు అందచేశారు. ప్రజా ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సినిమా, ఘంటశాల పాటల పోటీలు, నృత్యపోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సంక్రాంతి పర్వదినాన్ని తెలుగు ప్రజలు అందరూ ఒకే చోటకు చేరుకొని బోగిమంటలు వేసుకొని ఆనందోత్సవాల మధ్య ఆ పండుగను వేడుకగా చేసుకొనేవారని కుటుంబ సభ్యులు, ఇతర బంధువులు ఈ పండుగకు వచ్చేవారని అదేమాదిరిగా ఈ పర్వదినానికి ముందు ఈ వేడుకలు నిర్వహించాలని తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం దానికి పుదుచ్చేరి ప్రభుత్వం నిధులు కేటాయించడంవలన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మూడు రోజులు ఉత్సవాలలో కళాకారులు ప్రతిభను తిలకించడానికి ఫలపుష్పప్రదర్శన తిలకించడానికి జిల్లా నలుమూలలనుండి ఆదివారం సుమారు 70 వేలు మంది తిలకించడం చిన్న ప్రాంతమైన యానాంలో రికార్డు అన్నారు. తాను ఏ కార్యక్రమం చేపట్టినా యానాంకు ప్రత్యేక గుర్తింపురావాలని ప్రజలకు సంతోషం కల్గించాలనే లక్ష్యంతో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాలను చూసి జిల్లాలోను బిచ్‌ఫెస్టివల్, కోనసీమ ఫెస్టివల్, అనేక ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భగవంతుని, ప్రజల ఆశీస్సులతో నేను ఏ కార్యక్రమం చేపట్టినా జయప్రదం అవుతుందన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రతీయేటా ఈ ఉత్సవాలకు ప్రభుత్వ నిధులు కేటాయిస్తుందన్నారు. రాబోవు రోజుల్లో 5 రోజుల కార్యక్రమం చేయాలని ఉందని ఈ కార్యక్రమాలునిర్వహించడానికి ప్రభుత్వానికి చాలా కష్టమని కళాకారులను తీసుకురావడానికి ఆరు నెలలు ముందుగానే కార్యక్రమాలు సిద్ధంచేసుకోవాలన్నారు. ఈ ఉత్సవాలకు సహకరించిన సిఎంకు, మంత్రులకు, ఉన్నతాధికారులకు, యానాం అధికారులకు కళాకారులకు అలాగే వేనుకుండి కృషిచేసినవారికి యానాం ప్రజల తరుఫున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 2019 కల్లా యానాంలో జిప్‌మేర్ బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభిస్తామన్నారు. నర్సు క్వార్టుర్సు ప్రాంతంలో అధునాతన సౌకర్యాలతో జిప్‌మేర్ ఆసుపత్రిని నిర్మిస్తామన్నారు. రూ. 12 కోట్ల 58 లక్షలతో ఆయూష్ 50 పడకల ఆసుపత్రి ఏప్రిల్‌లో రూ. 2 కోట్లతో శంకుస్థాపన చేస్తామన్నారు. గిరియపేటలో 12 ఎకరాలలో 20 20 క్రికెట్ స్టేడియంను నిర్మిస్తామన్నారు. రాబోవుమూడున్నర సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలుచేయడానికి కృషిచేస్తామన్నారు. ఈ సభలో పరిపాలనాధికారి దువులూరి మాట్లాడుతూ కళలను ప్రోత్సహించిన ప్రతిఒక్కరూ చరిత్రకు ఎక్కుతారని రాబోవు కాలంలో ఈ ఉత్సవాలు పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడికి ఎంతో కీర్తిని ఇస్తాయన్నారు. మంత్రి మల్లాడి కృషివల్లనే ఈ ఉత్సవాలు ఘనంగా జరగడానికి కారణమన్నారు. ప్రజలందరూ ఒకే చోటకు చేరే అవకాశం ఈ ఉత్సవాల ద్వారా సాధ్యమవుతుందన్నారు. ఈ ఉత్సవాలకు ప్రజలు తరలిరావడంతో పట్టణం అంతా జనసందోహంతో నిండిపోవడమే కాకుండా రోడ్లున్ని ఎక్కడికక్కడా నిలిచిపోయినట్లు కనిపిస్తున్నాయన్నారు. వచ్చేవారు వస్తుంటే, వెళ్ళేవారు వెళ్తుండతో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు.

సుమారు సాయంత్రం 6 నుండి రాత్రి 12గంటల వరకు ఈ పరిస్థితి ఉందంటే ఈ ఉత్సవాల వలనే సాధ్యం అయ్యిందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సినీ ఆర్కెస్ట్రా ఎంఎం శ్రీలేఖ గీతామాధురి శ్రీకృష్ణమాలవిక, కృష్ణచేతన్య, హనుమాను మొదలగువారు వినిపించిన స్వరాంజలి ఆహుతులను మంత్ర ముగ్ధుల్నిచేశాయి. టిపి కళాకారులచే కామెడీ పారడీ ప్రేక్షకలలో నవ్వుల ఒరవడికి నాందిపలికాయి, గిన్నిస్ బుక్ రికార్డు హెూల్డర్‌చే మ్యాజిక్ షో ఆకట్టుకొంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కమీషనర్ జి. గౌరీసరోజిని, వ్యవసాయ శాఖ డిడి శివశంకర్ మురుగన్, తదితరులు పాల్గొన్నారు.











# ఘనంగా ముగిసిన సీపీఎం 22వ జిల్లా మహాసభలు



అచ్యుతాపురం: జిల్లా సమగ్రాభివృద్ధికై సిపిఎమ్ పోరాడుతుందని సిపిఎమ్ రాష్ట్ర నాయకులు సిహెచ్.నరసింగరావు అన్నారు. అచ్యుతాపురంలో 3 రోజుల పాటు జరిగిన సిపిఎమ్ జిల్లా 22వ మహాసభలు సోమవారం ఘనంగా ముగిసాయి. ఈ సభల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో పేద, దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల, కార్మికుల సమస్యలపై మరెన్నో పోరాటాలకు సన్నిద్ధమౌతుందన్నారు. అచ్యుతాపురంలో మొదట సారి జరిగిన జిల్లా మహా సభల్లో జిల్లాలో మూడేళ్ల పోరాటాలు, అనుభవాలను సమీక్షించారు. ఈ సభలో జిల్లా సమగ్రాభివృద్ధికై తీర్మానాలు చేసారు. తెలుగుదేశం ప్రజా వ్యతిరేక చర్యలపై ప్రజల తరపున సిపిఎమ్ పోరాటాలు ద్వారా చంద్రబాబు ఆర్భాటాలను ఎండగట్టాలని మహాసభ నిర్ణయించింది. అచ్యుతాపురంలో స్కిల్ డెవలాప్‌మెంట్ సెంటర్ పెట్టాలని, పరిశ్రమల్లో స్థానికులకు, నిర్వాసితులకు ఉద్యోగాల్లో ప్రాదాన్యత ఇవ్వాలని, గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తీర్మానం చేయడమైనది. వీటిపై మరిన్ని పోరాటాలు చేయటానికి రూపకల్పన చేయడమైనది. వివిద సమస్యలపై ఈ మహాసభల్లో 22 తీర్మానాలు చేయడమైనది. ఈ కార్యక్రమంలో డా॥ మిడియం బాబురావు, ఎమ్.కృష్ణమూర్తి, సిపిఎమ్ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.బాలకృష్ణ, ఎమ్.అప్పలరాజు, వెంకన్న, బి.ప్రభావతి, జి.కోటేశ్వర్రావు, కె.సురేంద్ర తోపాటు డివిజన్ కన్వీనర్ రొంగలి రాము, కర్రి అప్పారావు, కె.సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి

# చంద్రన్న బీమా అందజేత



కంచరపాలెం : గ్రేటర్ విశాఖ 41వవార్డు గజపతినగర్‌లో నివాసముంటున్న పట్నాల నాగమ్మ అనే వృద్ధురాలు గుండెపోటుతో ఆకస్మికంగా మరణించింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక 41వవార్డు టీడీపీ యువ నాయకుడు కార్తీక్ (కుట్టా) నాగమ్మ నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా చంద్రన్న బీమా వుందని చెప్పి ముందుగా రూ.5,000/-నగదును అందజేశారు. మిగిలిన రూ.25వేలు నాగమ్మ దిన కార్యం రోజున కుటుంబ సభ్యుల బ్యాంక్ అకౌంట్‌లో ప్రభుత్వం వారు వేస్తారని కార్తీక్ (కుట్టా) తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయ కుడు పెంటకోట అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కెజిబివి పాఠశాలలో

# ఉచిత నేత్ర వైద్య శిబిరం



కెజిబివి విద్యార్థినులకు కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

సబ్బవరం: మండల కేంద్రంలోని సబ్బవరం కెజిబివి పాఠశాలలో విశాఖపట్నం ఎల్.వి.ప్రసాద్ కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్యా రాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జ్ఞానేంద్రీయాలర్లో నేత్రాలు ఎంతో ప్రధానమైనవి అని, కాబట్టి ఎటువంటి నేత్ర సమస్యలు వున్న నిర్లక్ష్యం చేయకుండా నేత్ర వైద్యుడి వద్దకు వెళ్లి పరీక్షలు చేసుకొని మందులు వాడాలని అన్నారు. అనంతరం ఈ ఉచిత నేత్ర శిబిరంలో ఎల్.వి.ప్రసాద్ కంటి హాస్పిటల్ వైద్యులు 119 మంది విద్యార్థినులు కంటికి సంబంధిత పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. నలుగురు విద్యార్థినిలకు మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కంటి హాస్పిటల్‌కు ప్రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి డాక్టర్‌లు అప్పల రాజు, కో-ఆర్డినేటర్ రజిత, కెజిబివి పాఠ శాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మత్స్యకారులను ఎస్టీ లో చేర్చాలి

భీమిలి : భీమినిపట్నం ల గత ఎన్నికలలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తమ పార్టీ అధికారం లోకి వస్తే మా మత్స్యకారులను యస్.టి.జాభితా లో చేరుస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొంది పరచియున్నారు.అలాగే ఎన్నికల ప్రచారంలో కూడా మా మత్స్యకారులను యస్.టి.జాభితా లో చేరుస్తామని ప్రసంగించి మా మత్స్యకారుల సానుభూతి పొంది తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి వచ్చింది .వచ్చి సుమారు నాలుగు ఏళ్ళు కావస్తున్నా ఇంత వరకూ ఇచ్చిన హామీ నేర వెచ్చ లేదు మనదేశం లో అన్ని రాష్టలల్లో కూడా మత్స్యకారులు యస్.సి , యస్.టి. లు గా యున్నారు మన ఆంధ్రప్రదేశ్ లో ఇంత వరకూ మత్స్యకారులను యస్.సి,యస్.టి లు గా పరిగణించలేదు సముద్రంపై నిత్యం పోరాటం చేస్తూ ప్రాణాలతో చెలగాటం అడి వేట సాగిస్తూ జోవనోపాది కొరకు ఆరాటం పడుతున్నాం రెక్క ఆడితే గాని డొక్క ఆడని నిరుపేద కుటుంబం మా మత్స్యకారులు ఇంత వెనుక బడి యున్న మమ్ములను ప్రభుత్వం యస్ .టి.లు గా చేర్చక పోవడం దురదృష్టకరం అని భీమిలి ఎగువపేట గ్రామాభివృద్ధి సేవా సంఘం సెక్రెటరీ ఎ.నరసింగరావు అవేదం వ్యక్తం చేశారు.మాకు న్యాయం చేసేవరకు పోరటం చేస్తామని అన్నారు దీనికి మద్దతుగా మంగళవారం మా మత్స్యకారు లందరూ భీమిలి గంస్తభం వద్ద మానవహారం నిర్వహిస్తామని అన్నారు. ఇందులో వాసుపల్లి కొండబాబు, ఎగువపేట గ్రామాభివృద్ధి సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# 3,8,19 వార్డులలో ముగ్గుల పోటీలు



విశాఖపట్నం: 3,8,19 వార్డులలో సోమవారం జరిగిన ముగ్గుల పోటీలకు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గం కన్వీనర్ వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరయ్యారు. 3వవార్డులో ఆదర్శనగర్ మూడవ లైన్‌లో ఏర్పాటు చేయగా వంద మంది ముగ్గులు వేయగా బహుమతులు అందజేశారు. 8వవార్డులో వెంకోజిపాలెం గ్రామ సంఘం రోడ్డులో (20 మంది ముగ్గులు వేయగా బహుమతులు అందజేశారు. 19వవార్డులో రామనగర్ రామాలయం వీధిలో ఏర్పాటు చేయగా 140మంది ముగ్గులు వేశారు.

ఈ కార్యక్రమంలో పతివాడ కనకరాజు, ఆకెళ్ళ రమణమూర్తి, త్రినాధ్, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా

# వర్ణాస్ వస్త్ర దుకాణం ప్రారంభం

హాజరైన ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, ఎమ్మెల్యేలు



విశాఖపట్నం: అంతర్జాతీయంగా పేరొందుతున్న విశాఖలో ఇటువంటి వర్ణాస్ లాంటి వస్త్ర దుకాణాలు అవసరమని ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సీతమ్మధారలో సోమవారం వర్ణాస్ షాపింగ్ మాల్‌ను ఆయన ముఖ్య అతిధిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయనతో పాటు ఎమ్మెల్యేలు పి.విష్ణుకుమార్‌రాజు, వెలగపూడి రామకృష్ణ బాబు, నల్లమల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వస్త్ర రంగంలో వర్ణాస్ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మాల్ అధినేత వి.వెంకటరెడ్డి మాట్లాడుతూ విశాఖలో రెండవ షోరూమ్ సీతమ్మధారలో ప్రారంభించడం జరిగిందన్నారు. నరసింహానగర్‌లో ఇప్పటికే ప్రజాదరణ పొందిందని, మహిళలకు అవసరమైన వస్త్రాలు, బ్లౌజ్‌లు, చీరలు, మెటీరియల్స్, చుడీదార్‌లతో పాటు వర్ణాభరాలు, టైలరింగ్ అన్ని ఒకే చోట లభ్యమయ్యే విధంగా రెండువేల చదరపు అడుగుల విశాల ప్రాంగణంలో వర్ణాస్ రూపు దిద్దుకుందన్నారు.

విశాఖ ప్రజలు మరింత ఆదరిస్తారని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మధుశ్రీలత, మేనేజింగ్ పార్టనర్స్ శ్రీలక్ష్మి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శక్తితోనే మానసిక ఒత్తిడి నియంత్రణ

- సహజ రాజయోగతో మానసిక ప్రశాంతత
- విజెఎఫ్‌లో బ్రహ్మకుమారీస్ సెమినార్



విశాఖపట్నం : ప్రస్తుత దైనందిక జీవితంలో పరమాత్ముడి యొక్క ఆధ్యాత్మిక శక్తితోనే మానసిక ఒత్తిడిని అధికమించవచ్చునని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధి రామేశ్వరి (రమ) వివరించారు. సోమవారం డాబాగార్డెన్స్ వి.జె.ఎఫ్. ప్రెస్‌క్లబ్‌లో వైజాగ్ జర్నలిస్ట్‌ల ఫోరమ్, బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఏర్పాటుచేసిన సెమినార్‌లో రామేశ్వరి మాట్లాడుతూ ప్రధానంగా మానవజీవితంలో ఐదు అంశాలకు సంబంధించే ఒత్తిడి అధికమవుతుందన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసు కోకపోవడం, శారీరక, మానసిక అనారోగ్యం, పరిస్థితుల ప్రభా వం, మానవజీవితం పట్ల యదార్థ అవగాహన లోపించడం, ఆలోచనలపై సరైన నియంత్రణ లేకపోవడం మానసిక ఒత్తిడికి ప్రధాన కారణమన్నారు. వీటిని సూక్ష్మమార్గాల ద్వారా అధికమించడానికి సహజ రాజయోగ టెక్నిక్స్ ఉపకరిస్తాయన్నారు. సమయం విలువ తెలుసుకొని ప్రాముఖ్యతను బట్టి సమయపాలన సాగించాలన్నారు. శారీరక ఆహారపు నిద్ర యొక్క అలవాట్లు, మానసిక ఆరోగ్యం కోసం భగవంతుని జ్ఞానం తప్పనిసరి అన్నారు. పరిస్థితులను తెలుసుకోనేందుకు కర్మల యొక్క పూర్వాపరాలు తెలుసుకోవాలన్నారు. మానవసమాజంలో బాధ్యతల్ని యధాతదంగా నిర్వహించుకోవడం, జీవన విలువలు పెంచుకోవాలన్నా ఈశ్వరీయ జ్ఞానం ఏకైక తరుణోపాయమన్నారు. ఆలోచనలను తాత్కాలికంగా నిలిపి ఆధ్యాత్మిక శక్తి కేంద్రమైన పరమాత్ముడి యొక్క నిశ్శబ్దశక్తిని తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సహజ రాజయోగ టెక్నిక్స్ ద్వారా ఒత్తిడిని సులభంగా అధికమించుకోవచ్చుకోనన్నారు. జర్నలిస్టులు నిరంతరం ఒత్తిడికి గురౌ తుంటారని వాటిని అధికమించేందుకు రాజయోగ దోహ దం చేస్తుందన్నారు. వి.జె.ఎఫ్. కార్యదర్శి సోడిశెట్టి దుర్గారావు, ఉపాధ్యక్షులు టి. నానాజీ, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు దివ్య, లలిత, మణి, నారాయణరావు, వి.జె.ఎఫ్. కార్యవర్గసభ్యులు ఈరోతి ఈశ్వరరావు, డేవిడ్‌రాజ్, గయాజ్, దివాకర్, మాధవరావు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూకాంబిక దేవస్థానమా? తెలుగుదేశం కార్యాలయమా?





అనకాపల్లి : నూకాంబిక అమ్మ వారి దేవస్థానమా? తెలుగు దేశం పార్టీ కార్యా లయమా? అని వైఎస్ ఆర్‌సిపి, పట్టణ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. సిఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమమునకు స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్య నారాయణ నూకాంబిక దేవస్థానంలో పెట్టటంలో అంతరార్థమేంటి? నూకాంబిక దేవస్థానం ఈవో సుజాత దీనికి పూర్తి స్థాయిలో ఎందుకు సహకరిస్తున్నారు. దేవస్థానంలో మొత్తం పసుపు జెండాలతో, తెలుగు తమ్ముళ్లతో నిండిపోతున్నా ఈవో సుజాత ఎందుకు ప్రోత్సహిస్తున్నారు ఈవోకు ఎండోమెంట్ నుండి జీతం వస్తుందా?, పీలా గోవింద నుండి జీతం వస్తుందా? రోజులు గుడుస్తున్న కొద్దీ ఉత్తరాంధ్ర ఇల వేల్పు అయిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానాన్ని తెలుగుదేశం పార్టీ కార్యాలయంముగా మార్చేసారు. ఇదేకాకుండా వారి పుట్టినరోజులకు, నూతన సంవత్సర వేడుకలకు, పార్టీ కార్యక్రమములకు ఇలా ఒకటి కాదు. రెండు కాదు. వారి యొక్క ప్రతీ కార్యక్రమములకు నూకాంబిక దేవస్థానం వేదికగా మారుతుంది.

అయినా ఈవో ఎన్. సుజాతకు చీమకుట్టినట్లు కూడా లేదు. ఎమ్మెల్యే పీలా వీటన్నిటికి అనుకూలంగా ఉండాలనేనా ఈ రోజుకి కూడా పూర్తి స్థాయిలో కమిటీలు వేయకుండా భజన బృందంతో నడుపుతున్నారు.

# భీమిలిలో 1 కె రన్, 5 కె రన్



భీమిలి : భీమినిపట్నం లో జన్మభూమి కార్యక్రమం లో బాగంగా భీమునిపట్నం జోనల్ కార్యాలయం ఆద్వర్యంలో భీమిలి బీచ్ రోడ్ లో గల బాలికల గురుకుల పాటశాల వద్ద భీమిలి జోనల్ కమిషనర్ బి.సన్యాసి నాయుడు జెండా ఊపిపరుగును ప్రారం భించారు.ఈ పోటిల్లో వివిధ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఒక కిలో మీటరు పరుగు పందెం పోటిలో పాలుగున్నారు .ఇందులో గెలుపొందిన వారికీ బహుమతులు అం ద జే శా ర ు . అ న ం త ర ం మానవహారం నిర్వహించారు.అలాగే భీమిలి మండలా ధ్యక్షురాలు యర బాల కృష్ణవేణి,జెడ్పీటీసీ సరగడ అప్పారావు , 5 కె రన్ జెండా ఊపి ప్రారం భించారు.ఈ పోటిల్లో భీమిలి మండలం లో గల స్కూల్స్,కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు సుమారు వందమంది 5 కె రన్ పోటిలో పాలుగున్నారు. ఇందులో గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమం లో తాహసిల్దారు గంగాధరరావు, కె.ఏ.బాలమణి, పి.ఇ.టి.లు పాల్గొన్నారు.

# విజయం సాధించిన తెలుగు వర్సిటీలు

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం, రఘు ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా నిర్వహిస్తున్న సౌత్‌జోన్ బాలుర క్రికెట్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. క్రీడా పోటీలు రఘు ఇంజనీరింగ్ కళాశాల,ఎం.వి.జి.ఆర్, విజ్జి, రైల్వే మైదానంలలో జరిగాయి. పోటీలను ఏయూ క్రీడా విభాగ సంచాలకులు ఆచార్య ఎం.విజయ మోహన్, రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి రఘులు పర్యవేక్షించారు. సోమవారం పోర్ట్ మైదానంలో జరిగిన తొలిపోటీలో అన్నామలై విశ్వవిద్యాలయం, ఎస్.వి విశ్వవిద్యాలయం (తిరుపతి)తో పోటీపడ్డాయి.

అన్నామలై వర్సిటీ 15.5 ఓవర్లలో 69 పరుగులకు ఆలౌట్ కాగా వెంకటేశ్వర వర్సిటీ 10.5 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 72 పరుగులు చేసింది.


## ప్రకటన

రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్,
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, హైదరాబాద్ వారి సమక్షంలో కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 13(4) మరియు కంపెనీల (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 30(6)(ఎ) విషయంలో

మెస్సర్స్, సాయిప్రియ ఎస్టేట్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్, (సి ఇన్: యు 70102 ఏపి1994 పి ఎల్ సి 017607), వారి ఆఫీస్ డోర్ నెం. 5-170, రుషికొండ, విశాఖపట్నం -530045, ఆంధ్రప్రదేశ్.

### ప్రకటన

యావన్మంది ప్రజలకు ఇందు మూలంగా తెలియజేయునది ఏమనగా, కంపెనీ తను నమోదిత కార్యాలయ ప్రదేశమును డోర్ నెం. 5-170, రుషికొండ, విశాఖపట్నం-530045, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రంలోని జి-10, డోర్ నెం.10-2-10, ఎ.సి. గార్డ్స్, హైదరాబాదుకు మార్చుటకు వీలుగా 20 డిసెంబర్ 2017న సభ్యులచే ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానము అనుసరించి మెమొరాండం ఆఫ్ అసోషియేషన్ యొక్క క్లాస్ II యొక్క సవరణను ధృవీకరించాలని కోరుతూ కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వమునకు ధరఖాస్తు చేయాలని ప్రతిపాదిస్తున్నది. కంపెనీ నమోదిత కార్యాలయం యొక్క ప్రతిపాదిత మార్పుచే ఏ ఆసక్తికైన భంగం వాటిల్లే పరిస్థితి వుంటే ఈ ప్రకటన ప్రచురింప బడిన తేదీ నుండి పద్నాలుగు (14) రోజులు లోపు రీజనల్ డైరెక్టరు, సౌత్ రీస్ట్ రీజియన్, 3 ఫ్లోర్, కార్పొరేట్ భవన్, జి.ఎస్.ఐ., బండ్లగూడ, హైదరాబాద్ -50068, తెలంగాణ వారికి అతడు / ఆమె ఆసక్తి కారణంలు పేర్కొంటూ అభ్యంతరాలను తెలుపవచ్చు లేదా తెలుపుటకు చర్య తీసుకోవచ్చు లేదా రిజిష్టరు పోస్టు ద్వారా పంపుతూ ఒక్క కాపీని ఈ దిగువ పేర్కొనబడిన చిరునామ వద్ద కంపెనీ నమోదిత (కార్యలయం వద్ద ధరఖాస్తు కంపెనీకి) పంపాలి.

డోర్. నెం. 5-170,
రుషికొండ,
విశాఖపట్నం-530045
ఆంధ్రప్రదేశ్

సాయిప్రియ ఎస్టేట్స్ అండ్ రిసార్ట్స్
డి.ఆర్.కె ప్రసాద్, ఎం.డి.
డిన్: 00648821

# విజయభాను
## సంపాదకీయం

## రాజకీయ రజనీ!

రజనీకాంత్ పార్టీ పేరు, సిద్ధాంతాలను ఇంకా ప్రకటించలేదు. అయినప్పటికీ రజనీకాంత్ అనుసరించే విధానాలు ఏమిటో ఆయన ప్రకటనలను బట్టి తెలుస్తున్నది. ఆయన అసెంబ్లీ ఎన్నికలలో అన్ని స్థానాలకు పోటీ చేస్తానన్నారు. అంటే ఇప్పుడున్న ద్రవిడ పార్టీలను రెండింటినీ ఆయన వ్యతిరేకిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలపై స్పష్టత ఇవ్వడం లేదు. సందర్భాన్ని బట్టి నిర్ణయిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా చాలా వ్యవధి ఉన్నది. ముందుగా వచ్చేవి లోక్‌సభ ఎన్నికలే. అయినప్పటికీ హడావుడిగా ఎందుకు పార్టీ పెడుతున్నట్టు అనే సందేహం కలుగుతున్నది. ఎట్టకేలకు నటుడు రజనీకాంత్ తమిళ రాజకీయాల్లో ప్రవేశిస్తున్నట్టు ప్రకటించారు. రజనీకాంత్, కమల్‌హసన్ రాజకీయాలలోకి ప్రవేశించనున్నట్టు కొంతకాలంగా చెబుతూనే ఉన్నారు. కమల్‌హసన్ ఒకడుగు ముందుకు వేసినట్టు కనిపించినప్పటికీ, మళ్ళా స్తబ్దుగా మారారు. దీంతో ఇక రజనీకాంత్ ముందడుగు వేస్తారా అనే అంశంపై అందరి దృష్టి నిలిచింది. అన్నా డీఎంకు తిరుగుబాటు అభ్యర్థి, శశికళ బంధువు దినకరన్ ఇటీవల జయలలిత మరణం వల్ల ఖాళీ అయిన ఆర్‌కే నగర్ నియోజకవర్గం నుంచి గెలువడంతో భవిష్యత్ రాజకీయాలు ఎట్లా ఉంటాయనే చర్చ మొదలైంది. ఈ ఉప ఎన్నిక ఫలితాలు వెలువడిన తరువాత- రజనీకాంత్ తన అభిమాన సంఘాలతో ఐదు రోజులపాటు చర్చలు జరిపారు. ఈ చర్చలు ముగిసిన వెంటనే తాను రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్టు ఆదివారంనాడు ప్రకటించారు. రెండు ద్రవిడ పార్టీలతో ప్రజలు విసిగిపోయి ఉన్నారనే అభిప్రాయం ఇటీవలి కాలంలో వ్యక్తమవుతున్నది. రాజకీయాలలో కొత్త నీరు చేరాలని ప్రజలు కోరుకుంటున్న దశలో రజనీకాంత్ కొత్త రాజకీయపక్షం స్థాపిస్తున్నట్టు ప్రకటించారు. తన రాజకీయ ప్రవేశం తక్షణావసరమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అవినీతిని అంతమొందించి, నిజాయితీతో కూడిన, పారదర్శక పాలన నెలకొల్పుతానని, అధ్మాత్మిక రాజకీయాలు నెరుపుతానని ఆయన వివరించారు. తాము ఎన్నికైతే మూడేండ్లలో వాగ్దానాలను అమలు చేస్తామని, చేయలేకపోతే వెంటనే రాజీనామా చేస్తామని చెప్పడాన్ని బట్టి ఆయన నిబద్ధత గల రాజకీయాలను ప్రచారం చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తున్నది. అవినీతి రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రచారం సాగించి కేజ్రీవాల్ ఢిల్లీలో విజయవంతం కావడం గమనార్హం. రజనీకాంత్ రాజకీయాలలో నెగ్గుకురాగలరా అనే విషయం ఎట్లా ఉన్నా, ఆయన ప్రవేశించిన సందర్భం మాత్రం అనుకూలంగా ఉన్నది. జయలలిత మరణించడం, కరుణానిధి వృద్ధాప్యంతో క్రియాశీల రాజకీయాలకు దూరం కావడం వల్ల తమిళనాట రాజకీయ శూన్యం ఏర్పడ్డది. జయలలి త తరువాత అన్నాడీఎంకేలో చెప్పుకోదగిన నాయకుడు ఒక్కరూ లేరు. గత ఏడాది అంతా నాయకుల కుమ్ములాటతోనే గడిచింది. అన్నాడీఎంకేలోని రెం డు పక్షాలు పదవుల కోసం తగవులాడుకోవడం, శశికళ ప్రాబల్యం నుంచి బయటపడి అధికారం కాపాడుకోవడానికి ఒక్కటి కావడం మొదలైన పరిణామాలన్నీ ప్రజలకు రోత కలిగిస్తున్నాయి. జయలలిత మరణం వల్ల ఖాళీ అయిన ఆర్‌కే నగరం నియోజకవర్గం నుంచి దినకరన్ ఎన్నికయినప్పటి కీ, ఈ ఎన్నికల ఫలితాన్ని రాష్ట్రంలో శశికళ పట్ల ఉన్న ఆదరణకు సూచికగా భావించలేము. డీఎంకే పరిస్థితి కూడా గొప్పగా లేదు. గత అసెంబ్లీ ఎన్నిక ల ముందు కరుణానిధి వారసత్వం కోసం ఇరువు రు కుమారుల మధ్య సాగిన కలహం పార్టీ విజయావకాశాలను దెబ్బకొట్టింది. స్టాలిన్ వైపు కరుణానిధి మొగ్గు చూపినప్పటికీ, ఆయకు తండ్రికి ఉన్నటువంటి జనాకర్షణ లేదు. ఏడాదికాలంగా తమిళనాడు రాజకీయం అనేక మలుపులు తిరిగింది. అసెంబ్లీలో బయటా వివిధ సందర్భాలలో ప్రతిపక్ష నేత అయిన స్టాలిన్ పరిణత వైఖరిని ప్రదర్శించలేకపోయారు. అన్నాడీఎంకే, డీఎంకే పార్టీలలో ఏదో ఒకటి అధికారంలోకి రావడం, అవినీతి పాలన సాగించడం, ప్రజలు విధిలేక రెండింటిలో ఏదో ఒక దానిని ఎన్నుకోవడం ఎంతో కాలంగా సాగుతున్నది. ఈ రెండింటికి భిన్నంగా విశ్వసనీయమైన మరో రాజకీయపక్షం లేదు. ఈ రాజకీయ శూన్యత రజనీకాంత్‌కు అనుకూలాంశం. రజనీకాంత్ పార్టీ పేరు, సిద్ధాంతాలను ఇంకా ప్రకటించలేదు. అయినప్పటికీ రజనీకాంత్ అనుసరించే విధానాలు ఏమిటో ఆయన ప్రకటనలను బట్టి తెలుస్తున్నది. ఆయన అసెంబ్లీ ఎన్నికలలో అన్ని స్థానాలకు పోటీ చేస్తానన్నారు. అంటే ఇప్పుడున్న ద్రవిడ పార్టీలను రెండింటినీ ఆయన వ్యతిరేకిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలపై స్పష్టత ఇవ్వడం లేదు. సందర్భాన్ని బట్టి నిర్ణయిస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా చాలా వ్యవధి ఉన్నది. ముందుగా వచ్చేవి లోక్‌సభ ఎన్నికలే. అయినప్పటికీ హడావుడిగా ఎందుకు పార్టీ పెడుతున్నట్టు అనే సందేహం కలుగుతున్నది.

# యువకుడు హత్యకేసులో నిందితుడు అరెస్ట్..



గాజువాక: ఈ నెల 6వ తేదీ అర్ధరాత్రి పారిశ్రామిక ప్రాంతం 48వ వార్డు ఇందిరాకాలనీ-2లో జరిగిన యువకుడి హత్య కేసులో నిందితుడిని సోమవారం సాయంత్రం మల్కాపురం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సోమవారం మల్కాపురం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీఐ కేశవరావు కేసుకు సంబంధించిన తెలపిన వివరాల ప్రకారం......... కుంది ధనరాజ్ (25) అనే యువకుడు అలాగే అదే కాలనీకి చెందిన వడ్డాది శివప్రసాద్(25) అనే మరో యువకుడు స్నేహితులు. ఉపాదికోసం విదేశాలకు వెళ్ళి వస్తుంటారు. గత సంవత్సరం వరప్రసాద్ దుబాయికి వెళ్ళేటప్పుడు వ్యాయామానికి సంబంధించిన డంబుల్ అనే వస్తువును ధనరాజ్‌కి ఇచ్చి దానిని ఉపయోగించుకున్న తరువాత స్థానికంగా ఉన్న జిమ్‌కు అప్పజెప్పమని తాను వెళ్ళిపోయాడు. అయితే కొద్దిరోజుల తరువాత ధనరాజ్ కూడా సౌదీ వెళ్ళవలసి ఉండగా వరప్రసాద్ ఇచ్చిన డంబుల్‌ను జిమ్‌కు అప్పజెప్పకుండా తనతో పాటు సౌదీ తీసుకొని వెళ్ళిపోయాడు. అక్కడ అదే కాలనీ చెందిన క్రిష్ణ అనే యువకుడు ఉండడంతో ఆ ఇద్దరూ డంబుల్‌ను అక్కడ ఉపయోగించుకునేవారు. అయితే ధనరాజ్ ఓ ఏడాది తరువాత ఇంటికి వచ్చేటప్పుడు లగేజ్ ఎక్కువగా ఉండడంతో ఆ డంబుల్‌ను క్రిష్ణకు అప్పగించి తను వచ్చేటప్పుడు తీసుకొని రమ్మన్నాడు. ఆ తరువాత క్రిష్ణకు కూడా లగేజ్ ఎక్కువగా ఉండడంతో ఆ డంబుల్‌ని సౌదీలోనే వదిలి వచ్చేసాడు. ఇంటికి వచ్చిన క్రిష్ణను ధనరాజ్ డంబుల్ గురించి అడిగాడు. అది అక్కడే వదిలి వచ్చేసానని తెలియజేయడంతో ఏలాగైనా డంబుల్ ఇవ్వాలని లేని పక్షంలో ఆరువేల రూపాయిలు చెల్లించాలని పట్టుబట్టాడు. అయితే డంబుల్ యజమాని అయిన ప్రసాద్ మాత్రం డంబుల్ గురించి ధనరాజ్‌ను అడగక పోయినా ధనరాజ్ మాత్రం క్రిష్ణపై ఒత్తిడి తెచ్చేవాడు. చివరకు క్రిష్ణ క్రొత్త డంబుల్‌ను కొనుగోలు చేసి ధనరాజ్‌కు ఇచ్చాడు. ఆ వస్తువును ధనరాజ్ వరప్రసాద్‌కు ఇచ్చేసాడు. ధనరాజ్ అంతటితో ఆగకుండా డంబుల్ తక్కువ ధర కలిగినది ఇచ్చావని మరో మూడువేల రూపాయిలు ఇవ్వాలని క్రిష్ణను అడిగాడు. అయితే తన దగ్గర సొమ్ము లేదని చెప్పినా ధనరాజ్ వినకపోవడంతో క్రిష్ణ వెయ్యి రూపాయిలు ఇచ్చాడు. అయినా తృప్తి పడడని ధనరాజ్ క్రిష్ణతో వివాదం పెంచుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వరప్రసాద్ ధనరాజ్‌ను మందలించాడు. అయినా ధనరాజ్ పట్టువీడలేదు. చివరకు వరప్రసాద్ క్రిష్ణతో ధనరాజ్‌కు మరో వెయ్యి రూపాయిలు ఇప్పించాడు. దీంతో అక్కడి నుండి ధనరాజ్ వెళ్ళిపోయాడు. ఈ విషయంపై వరప్రసాద్ ధనారాజ్ మేనల్లుడితో మాట్లాడుతుండగా అటువైపు నుండి వెళ్తున్న ధనరాజు వరప్రసాద్‌పై దాడిచేసాడు. ఈ వివాదం చిలికి చిలికి గాలివానలా మారింది. ఈ వివాదం ముదరడంతో వరప్రసాద్ తల్లి రాములమ్మ అక్కడికి వచ్చి వరప్రాద్‌ను అక్కడి నుండి తీసుకొని వెళ్ళేందుకు ప్రయత్నించింది. ఆ సమయంలో ధనరాజ్ రాములమ్మను దుర్భాషలాడుతూ పైకి చెప్పుకోలేని అసభ్యపదజాలంతో దూషించేసరికి వరప్రసాద్ కోపాద్రిక్తుడై ప్రక్కనే ఉన్న కర్రతో ధనరాజ్ తలపై కొట్టడంతో ధనరాజ్ కుప్పకూలాడు. వెంటనే స్థానికులు ధనరాజ్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు వచ్చి ధనరాజ్‌ను మొదటగా స్థానిక ప్రయివేటు ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచన మేరకు కేజీహెచ్‌కు తరలించే సమయంలో మార్గమధ్యలోనే ధనరాజ్ మృతి చెందాడని, ఈ కేసును నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని సి.ఐ. కేశవరావు తెలిపారు.

# జీవీఎంసీకి రెండు వాహనాలు అందజేసిన హెచ్‌పీసీఎల్



గాజువాక: హిందుస్థాన్ పెట్రోలియమ్ కార్పొరేషన్ లిమిటెడ్ (విశాఖ్‌రిఫైనరీ) జీవీయంసీ కి రెండు వాహనాలను అందజేసింది. సీఎస్సార్ కార్యక్రమంలో భాగంగా హెస్‌పిసియల్‌సంస్థ సుమారు 60 లక్షల రూపాయిలతో అంబులెన్స్, సెప్టిక్‌ట్యాంక్‌లను కొనుగోలు చేసి సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్, ప్రభుత్వవిప్ స్థానిక ఎమ్మెల్యే గణబాబుల చేతులమీదుగా జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి హేమంత్‌కు సంస్థ డైరెక్టర్ వినోద్ సోనాయ్ అందజేసారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్, గణబాబులు మాట్లాడుతూ హెచ్‌పీసీఎల్ తన సీఎస్సార్ నిధులతో ఈ ప్రాంతలో అనేక అభివృద్ధిపనులు, సేవా కార్యక్రమాలతో పాటు పలు సంక్షేమ కార్యక్రమా లను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటీవల 31 కోట్ల రూపాయిలతో గెడ్డలను ఆధునీకరించడం అలాగే స్వచ్ఛభారత్‌కు లక్షల రూపాలయిలను జీవీఎంసీకి అందజేయడం హర్షించదగ్గ విషయమన్నారు. హెచ్‌పీసీఎల్ అందజేసిన అంబులెన్స్‌ను శ్రీహరిపురం గుల్లలపాలెం ఆసుపత్రి ఆధ్వర్యంలో స్థానిక ప్రజల వైద్య సేవల కోసం అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. హెచ్‌పీసీఎల్ భవిష్యత్‌లో ఈ ప్రాంతంలో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులతో పాటు హెచ్‌పీసీఎల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### శ్రమయే దైవం

పల్లె, పేటలు మనవే...
ఏరు, దుక్కులు వనదే...
ఏమిరో... శ్రమించు నోళ్ళు;
పనులకు పోంద్రో...
కాడెద్దులుతోను
గరువును దున్ని
నాగలి పట్టి
సాలును పూసి
పారిన ఏరుకు గూడ
తారెలు తవ్వి తోవ
మీ చెమటే... జలము
మీ శ్రమయే... ఘనము
శ్రమతో కార్మిక-చలి చలి గున్న
శ్రమతో ధార్మిక-మండే యెండలు వున్న
ఎత్తిన బంగీ-దించిన బంగీ
ఓర్మితో శ్రమలే...
కార్ఖాన పనులే...
నలుదిక్కులులోను
నలుమూలలులోను,
శ్రమ పావనమే - కనిపిస్తుంది
ప్రపంచానికే-శ్రమయే మేలనిపిస్తుంది

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం:9290839512

## పంచాంగం

మాసం : ధనుర్మాస; తిథి : సప్తమి మ.3.51; హస్త రా.1.48; వ. ఉ.9.48ల 11.26.

మంగళవారం 09-01-2018

**మేషం** : బంధువులను కలుసుకుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విష యంలో శ్రమాధిక్యత, ప్రయాసలెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి. **వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి. **మిథునం** :స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు. **కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథ కాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి. స్త్రీలకు నూతన వ్యక్తుల పరిచయం ఎంతో ఇబ్బంది కలిగిస్తుంది. **సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరు ద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యా యులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. **కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తల పెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు. **తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది. **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమా వేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. **ధనుస్సు** : ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారు లకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం. **మకరం** : ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. **కుంభం** :కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పనిభారం అధికమవుతుంది. **మీనం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టు బడులకు అను కూలం. సోదరీ, సోదరుల మధ్య ఏకీభావం కుదరదు.ఖర్చులకు సరిపడు ఆదాయం సమకూర్చుకుంటారు.

# శ్రీరామదూత శిరసా: నమామి:



అంజనేయస్వామి చరిత్ర చదివిన వారికి బ్రహ్మ చర్య వ్రతపాలన, శీలరక్షణ, బలబుద్దుల వికాసము శ్రీరామ చంద్రులవారియెడల భక్తి పూర్వకమైన దాస్య భావము మెదలైన మహత్తర గుణోపదేశము లభిస్తాయి. తనని ప్రార్థించిన భక్తులకు వెల్లప్పుడూ సంరక్షిస్తుంటాడు. ఆస్వామి ,భూత, ప్రేత రాక్షసాదులు ఆ స్వామినామాన్ని ఉచ్ఛరించినంత మాత్రమే పారిపోతాయి.

స్మరణ చేస్తేనే చాలు, అనారోగ్యం కుదుటపడుతుంది. మానసిక దౌర్భగ్య సంఘర్షణలో ఆస్వామి సహకారం లభిస్తుంది. ఆయనవల్ల తులసీదాసుకు రామదర్శనం లభిస్తుంది. ఆయన్ని ధ్యానిస్తే అలౌకికమైన సిద్ధులు లభిస్తాయి. ఆ స్వామి బాలబ్రహ్మచారి ఆయన పరాక్రమం ఆమోఘం.

అందుకే శ్రీ రామచంద్రుడు హనుమంతుని యశస్సు గురించి చెబుతూ, "యుద్ధంలో ఆంజనేయుడు చూపించచన పరాక్రమాన్ని యముడు ఇంద్రుడు కుబేరుడు ఇతర లోకపాలకులెవరూ చూపలేరు. అన్నాడు.శ్రీ రామచంద్రునికి గెలుపు లభించడంలో హనుమంతుని వంటి నిష్కాను పరాక్రమవంతుడి పాత్ర ఎంతోవుంది. హనుమంతుడు ఒక్కడు జీవించేవుంటే చాలు మనసంతా లేకుంటేనేం శ్రీరాముడికి తప్పక జయం లభిస్తుంది. అని యుద్ధకాండలో అంటాడు. జాంబవంతుడు, ఆయనలో వుండే శ్రీరామభక్తి కారణంగానే ఆంజనేయుని స్మరణ అమోఘమైన ఫలాన్ని సాధిస్తుంది. జీవితంలో సమస్యలెదురై క్లిష్టపరిస్థితిలో వున్నప్పుడు కార్యసాధనకై భక్తులు శ్రీరామసమమేతుడైనా ఆ రామభక్తుని స్మరిస్తే చాలు, భక్తజనవ శంకరుడైన హనుమంతుడు వెంటనే వారి కోరికలు తీరుస్తాడు.శ్రీరామ నామాన్ని ఆంజనేయుడు తన జీవిత సర్వస్వంగా భావించాడు. హనుమంతుడు నలుడు, నీలుడు మెదలైన వానర వీరులకు శ్రీరామనామాన్ని ఉప దేశిస్తూ "త్రాసులోని ఒక పళ్లెంలో [illegible] అనంత కోటి జ్ఞాన ధ్యాననాది

## సంకీర్తన

రెండవపళ్లెంలో కేవలం శ్రీ రామనామాన్ని ఉంచితేచాలు అవన్ని కలిసినా సరితూగవు"అంటాడు.

శ్రీరామనామాన్ని జపించేవారిపట్ల ఆంజనేయస్వామి తప్పక ప్రసన్నుడై వుంటాడు. అటువంటి వారిపట్ల వారికి తనుకల్ప వృక్షమై సమస్త కోరికలను తప్పక తీరుస్తాడు.

"సమస్తరోగాములకు ఒకే ఒక దివ్యౌషథం కలదు. ఆదియే భగవన్నామం"

మనో నియంత్రణ ముఖ్యంఆధ్యాత్మిక అనేది ఎవరో అందిస్తే వచ్చేదికాదు.ఇతరులు ఎవరైనా ఒక మార్గం చూపగలరే గాని ఆ మార్గంలో గమ్యం చేరేందుకు మనబదులు నడవరు. మన అడుగులతో మనం నవాల్సిందే.ఒకరి బదులుద మరొకరు పరీక్ష రాయడం నేరమని విద్యార్థులకు తెలుసు. అదే విధంగా ఒకరికిబదులు మరోకరు ధ్యానం చేసినా ఫలిత ముండదు. ఆధ్యాత్మీక చింతనకు ముఖ్యం కోరికల నుండి మనసును దూరం చేయడం అని పెద్దలు చెబుతారు. నిజమే, పదునుపోయిన కత్తి పండును కోసేందుకు పనికిరానట్టే, అనవసరపు ఆర్షణలకు అల్లుకుపోయిన మనసు మంచి వైపు మళ్ళలేదు.కోరికల భౌతిక సుఖాలు, ఆకర్షణల నుండి మెదుడును,

మనసును దూరం చేసినప్పుడే అది ఆధ్యాత్మిక మార్గాన్ని గ్రహించ గలుగుతుంది. ఆలోచనలకు వేసిన మసకను తొలగించుకోవాలి. అలా తొలగించగలగినదే మననకు తొలగించుకోవాలి.

అలా తొలగించినదే ధ్యానం. ఆ ధ్యానంలో వున్న విశేషాన్ని తెలుసుకుంటే ఇక మిగిలిన ఆడ్డంకులన్నీ వాటంతట అవే తొలగిపోతాయి.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

మాడుగుల: జన్మభూమి కార్యక్రమాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌సి సభ్యుడు, టిడిపి జిల్లా అధ్యక్షడు పప్పల చలపతిరావు తెలిపారు. సోమవారం మండలంలోని వీరవిల్లి అగ్రహారం, గోటివాడఅగ్రహారం, పోతనపూడి, ముకుందపురం గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలను అధికారులు నిర్వహించారు. వీరవిల్లి అగ్రహారం గ్రామంలో ప్రత్యేక అధికారి శైలజ ఆద్వర్యంలో నిర్వహించిన జన్మభూమి గ్రామ సభకు ఎంఎల్‌సి సభ్యుడు చలపతిరావు హజరై మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం రాక ముందు ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ ఆఫీలకు వెళ్లేవారని ఇప్పుడు అలా కాకుండా సమస్యల పరిష్కారానికి నేరుగా అదికారులనే ప్రజల వద్దకు తీసుకురావడం జరుగుతుందన్నారు. దీనివల్ల కొన్ని సమస్యలు తక్షణమే పరిష్కారమవుతున్నాయని పెద్ద సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గ్రామస్తుల కూడా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాలేకపోతున్నారన్నారు. పింఛన్‌లు , గృహలు, రేషన్‌కార్డులు అడుగుతున్నారే తప్పా గ్రామ సమస్యలపై ఎవరూ ప్రశ్నించడంలేదని, దరకాస్తులు కూడా ఇవ్వడం లేదన్నారు. చెరుకు గిట్టు బాటు ధర గురించి, ధాన్యం మద్దతు ధర గురించి, మురుగుకాల్వల నిర్మాణల వంటి వాటిగురించి ఒక్క అర్జిని ఎవ్వరూ ఇవ్వలేదన్నారు. రైతులు వారి ఉద్దేశాలు అలోచలనల గురించి తెలియజేస్తే తాము బడ్జేటలో కేటాయింపు లు సక్రమంగా చేయగల మని, నిధులు సద్వినియోగం అవుతాయన్నారు. ప్రజలు నాయకులను మర్చడం కాదని అవసరమైన వాటిని అడగడం నేర్చుకోవాలన్నారు. జన్మభూమి సభలో అన్ని శాఖలకు సంబందించి ఎన్ని ఆర్జిలు వచ్చాయి, ఎన్ని పరిష్కామయ్యాయి, ఎన్ని మిగిలి ఉన్నాయో తెలియ జేయకపోవడమేమిటని అధికారులను ప్రశ్నించారు. కొందరు రైతులు మాట్లాడుతు గత రెండేళ్లుకు సంబందించి పంటల నష్టపరిహరం మంజూరు చేయలేదని చలపతిరావు దృష్టికి తీసుకు వచ్చారు, ఈకార్యక్రమంలో తహశీల్దార్ ఎల్.రామారావు, ఎంపిటిసిలు చెల్లంనాయుడు, మజ్జి రామారావు, సర్పంచ్ షేక్.బీబీ దాడిరాజేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్నా ఎంఎల్‌సి చలపతిరావు

## పెదలంకలో జన్మభూమి మన ఊరు కార్యక్రమం



కాజులూరు : మండలంలో పెదలంక గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ పాలీకదేవి అధ్యక్షతన జన్మభూమి మన ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పధకాలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆమె కోరారు. ముందుగా జన్మ భూమి ప్రతిజ్ఞను చేశారు. మండల తహశీల్ధార్ పోతు రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న జన్మ భూమిలో పేదలు ఉన్నత విద్యకు, అందరికి ఇళ్ళు, చంద్రన్న బీమా వంటి సంక్షేమ పధకా లను సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు. అనంతరం సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులు, పింఛన్లు, ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ వరలక్ష్మి, విఆర్వో శ్రీరాం, టీడీపీ నాయకులు, బొండా వెంకన్న, శ్రీను, ఎన్‌ఆర్‌ఇజిఎస్, పలు శాఖ అధికారులు, జెడ్పీ సభ్యులు యాళ్ళ సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రెజరీ జిల్లాశాఖ అధ్యక్షునిగా శ్రీనివాసరావు



విజయనగరం: అమరావతి ఖజానా ఉద్యోగుల సంఘం మరియు కృష్ణాజిల్లా ఖజానా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శోభన్‌బాబు ఎన్నికల అధికారిగానూ, వారి సహాయకులుగా రవీంద్ర, సతీష్, ఎస్.భాస్కరరావుల ఆధ్వర్యంలో జిల్లా ఖజానా కార్యాలయంలో విజయనగరం జిల్లా శాఖ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో అధ్యక్షులుగా కొప్పిశెట్టి శ్రీనివాసరావు, సహ అధ్యక్షులుగా గేదెల పద్మావతి, ఉపాధ్యక్షులుగా (మహిళా విభాగం) సాగి సంతోషి వరలక్ష్మి, సగరం రామకృష్ణ, రాకురి సత్య ఆదిత్య సింగ్, అపడాం తవిటన్న, కార్యదర్శిగా పప్పిరెడ్డి నాగమణిరెడ్డి, సంయుక్త కార్యదర్శిలుగా (మహిళా విభాగం) యర్రంశెట్టి వెంకటేశ్వరమ్మ, అరసవిల్లి రాజేష్, పోల వరలక్ష్మి, కోశాధికారిగా పుత్సల సురేష్‌కుమార్ ఎన్నికయ్యారు.

### బ్రాండిక్స్ వారి

## ఉచిత క్యాన్సర్ వ్యాధి పరీక్షలు, చికిత్సలు




అచ్యుతాపురం: బ్రాండిక్స్ వారి ఆద్వర్యంలో ఉచిత క్యాన్సర్ వ్యాది పరీక్షలు, చికిత్సల కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు బ్రాండిక్స్ ఇండియా పార్టనర్ దొరస్వామి సోమవారం తెలిపారు. ఈ ఉచిత క్యాన్సర్ వ్యాది పరీక్షలు, చికిత్సల కార్యక్రమాన్ని సినీ నటి, కాస్ట్యూమ్ డిజైనర్, ఫౌండర్ ఆఫ్ లైఫ్ ఎగైన్ ఫౌండేషన్ తాడిమళ్ల గౌతమి నేడు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలు మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి, విశాఖపట్నం వారి సహకారంతో ప్రతి నెలా 1, 3వ ఆదివారాల్లో బ్రాండిక్స్ సంస్థ ప్రక్కన ఉన్న ప్రశాంతి పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు దొరస్వామి తెలిపారు.

### ప్రారంభమైన

## క్రికెట్ టోర్నమెంట్

అనకాపల్లి : మండలంలో గోపాలపురం గ్రామంలో సర్పంచ్, వైఎస్‌ఆర్‌సిపి మండల అద్యక్షులు గొర్లి సూరిబాబు ఆధ్వర్యంలో గుడివాడ అమర్ నాధ్ జన్మదినం సందర్బంగా నియోజకవర్గ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ క్రికెట్ పోటీ లను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారం భించారు. ఈ కార్యమ్రంలో పట్టణ అదికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, జాజుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాఖపట్నం: విశాఖ జిల్లా గౌడ సంఘం సమావేశం జగదాంబ జంక్షన్‌లో గల సంఘం కార్యాలయంలో జరిగింది. సంఘం అధ్యక్షుడు రామారావుగౌడ్, ప్రధాన కార్యదర్శి ఫరీదుల శ్రీనివాసరావు మాట్లాడుతూ 1937లో విశాఖలో గౌడ సంఘం ఏర్పాటయిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా డైమండ్ జూబ్లీ క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించారు. సంఘ నాయకులు జెర్రిపోతుల ప్రసాద్‌గౌడ్, అత్తిలి శంకరరావు, రేలంగి పెదబాబు, ఎం.రవిరాజుగౌడ్, ఎ.అప్పారావుగౌడ్, వి.వి.నారాయణరావుగౌడ్, ఎం.చిన్ని, మార్గాన విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తగిలి ఒకని మృతి

భీమిలి : భీమునిపట్నం భీమిలి 23వార్డు గొల్లలపాలెం వద్ద నక్కెల్ల నాగరాజు( 45) సొంత ఇల్లు నిర్మిస్తున్నాడు గోడలను పైపు నీళ్ళతో తడుపుతుండగా తోడుగుల్లు లేని తీగలకు కాలు తగిలి విద్యుత్ షాక్ గురై దూరంగా పడ్డాడు ఆసుపత్రి కి తెసుకొని వెళ్ళగా అప్పటికే మృతి చెంది నట్లు వైద్యులు తెలిపారు.

ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసి గృహప్రవేశం చెయాలని భావిస్తున్న తరుణంలో ఈ ఘటన జరగడం తో కుటుంబ సభ్యులు బోరున విలిపిస్తున్నారు.మృతదేహానికి భీమిలి పి.హెచ్.సి. శవ గారంలో పోస్ట్ మార్టం నిర్వహించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఇ.పి.శ్రీనివాసరావు తెలిపారు.

### ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు

## తక్షణమే చర్యలు

### విజయనగరం జిల్లా ఎస్పీ జి.పాలరాజు



విజయనగరం: విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.పాలరాజు సోమవారం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ను నిర్వహించారు. ఈ వ్యధ విభాగంకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 16 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు.

ఈ ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి, ఫిర్యాదు అంశంలను పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు, వాటిపై చర్యలు చేపట్టేందుకు సదరు ఫిర్యాదులను సంబంధిత పోలీసు అధికారులకు పంపారు.

ఫిర్యాదుల విభాగంకు వచ్చే ఫిర్యాదులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించి, వాటిపై తక్షణమే స్పందించాలని, వాటి పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను తనకు వెంటనే నివేదించాలని జిల్లా ఎస్పీ జి.పాలరాజు పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ వై.వి.శేషు పాల్గొన్నారు.

## భీమిలి జోన్ మరియు మండలంలో జన్మభూమి-మావూరు కార్యక్రమం



భీమిలీ : భీమునిపట్నం జోన్ పరిధి లో జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా 21వవార్డు, కు ఎగువపేట లో గల గ్రామాభివృద్ధి సేవా సంఘం స్టేజ్ వార్డు సభను నిర్వహించారు.ఈ కార్యక్రమం కు భీమిలి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చిక్కా .విజయబాబు,నోడల్ అధికారి యు.వి.వెంకటరావు, ఆద్వర్యం లో జరిగిన సభలో బాలికలు నృత్య ప్రదర్సన చేశారు.అర్హులకు రేషన్ కార్డు ,ఫించన్లు,చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి టీడీపీ టౌన్ అధ్యక్ష కార్యదర్సులు గంటా నూకరాజు,గాడు.సన్యాసి నాయుడు ,గాడు అప్పలనాయుడు, వి.ఆర్.ఓ.మంత్రిప్రగడ.వీర్రాజు, పట్టణ ప్రణాళిక అధికారి.ఉమామహేశ్వరరావు ,కోరాడ.రాజబాబు, జన్మభూమి కమిటీ సభ్యులు గరికిన.దాసు ,వి,గరగయ్య, పి.లక్ష్మికుమారి ,ఎమ్.దాసు ,హెచ్.ఎం.రాధాటీచర్ ,తదితరులు పాల్గొన్నారు. అలాగే తగరపువలస 9,10 వార్డుల లో జన్మభూమి కార్యక్రమంలో జోనల్ కమీషనర్ బి.సన్యాసి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన సభ లో అర్హులకు రేషన్ కార్డు ,ఫించన్లు,చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. టీడీపీ నాయకులు కొప్పులరమేష్, రవ్వవెంకటరావు, కొప్పుల.కృష్ణ, మాజీ కౌన్సలర్లు తదితరులు పాల్గొన్నారు.భీమిలి మండలం లో లక్ష్మీపురం ,సింగనభంద, నారాయణరాజు పేట,లక్ష్మీపురం లలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి మండలాధ్యక్షురాలు యరబాల కృష్ణవేణి ,అనిల్ ప్రసాద్ ,ఎంపీడీఓ హరిప్రసాద్,మాజీ ఎం.పి.పి.గాడు .వెంకటప్పడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కలలను నెరవేర్చటము కోసమే జన్మభూమి మావూరు

### చీపురుపల్లి జన్మభూమిలో బండారు



వరవాడ:ప్రణాళికావరవైనపాలన ద్వారాపేదప్రజలకలలనునెరవేర్చటవే తెలుగుదేశంపార్టిధ్యేయమనిపెందుర్తిశాసనసభ్యులుబండారుసత్యనారాయణమూర్తి అన్నారు.సోమవారముచీపురుపల్లిలోనిర్వహించిన జన్మభూమిమావూరుకార్యక్రమానికిబండారుసత్య నారాయణమూర్తిముఖ్యఅతిథిగాపొల్గొనిమాట్లాడారు గ్రామసభలద్వారా ప్రభుత్వ పధకాలను చేరవేసుందుకుజన్మభూమిమాఊరుకార్యక్రమాని న్నిర్వహిస్తుందన్నారు.అనంతరముపలువురులబ్ధిదారులుకు రేషన్ కార్డులు, పించన్లు, విద్యార్థులుకు స్కాలర్ షిఫ్ లుతో పాటు చంద్రన్నకానుకులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలోపరవాడఎంపిపిమాసవరపుఅప్పలనాయుడు, జిలా ్లప్రాదేశిక సభ్యులు పైల జగన్నాధరావు, సర్పంచ్ సబ్బవరపు రామస్వామి, చింతకాయల ముత్యాలు, ఎంపిడిఒ కరుణాకుమారి,తహశీల్దార్ మల్లేశ్వరావు, పంచాయితీ విస్తారణాధికారి హేమసుందర్ , వెలుగు ఎపిఒరంగారావు మరియు వివిధ శాఖ అధికార్లుత తదితరులు పాల్గొన్నారు.

## సింహగిరి పై నేడు చందన మాల విసర్జన



సింహచలం : సింహగిరి పై కొలువైవున్నా శ్రీ వరహా లక్ష్మీ నరసింహ స్వామి చందన మాల విసర్జణ కార్య క్రమంలో బారిగా చందన స్వాములు హాజరై వారు ఈ మండలం రోజులు స్వామి వారిని అత్యంత భక్తి తో నియమ నిష్ఠలతో స్వామి వారిని పూజించి నేడు వారి వారి పీఠములు వద్ద నుండి లేదా వారి గృహం వద్ద నుంచి స్వామి వారిని పూజించిన పిదప కుటుంబ సబ్యులు మరియు తోటి స్వాముల హరి నామ సంకీర్తల నడుము నా గురు స్వాములు అద్వర్యం లో ఇరుముడి కార్య క్రమం గావించుకుని స్వామి వారి రథం తో పాద యాత్రగా హరినామ కీర్తనలు తో తప్పెట గుళ్ళు, భజనలు ,కోలాటం,ఇతర సాంస్కృతిక కార్యక్రమము లతో సింహగిరి పైకి చేరుకొని వారి వెంట మోసుకు వచ్చిన ఇరుముడి చందన స్వామి కి అత్యంత భక్తి తో సమర్పించి స్వామి దర్శనం అనంతరం మాల విసర్జణ కార్యక్రమం భారీ ఎత్తున జరిగినది ఈ కార్య క్రమంలో వీరి తో పాటు గా అదివారం రాత్రి వివిధ గిరిజన ప్రాంతాల నుంచి చేరుకున్న చందన స్వాములు దేవస్థానం ఏర్పాటు చేసిన విడిదిలో సేద తీరి పైడిమాంబ లైటింగ్స్ ప్రాప్రియేటర్ వెన్ను భాస్కర్ రావు స్రుఖితీబ విడిది చేసిన భక్తులకు అల్పాహారం ఏర్పటు చేసిరి, గిరిజన స్వామిలు స్వామి వారికీ వారి సాంప్రదాయ నృత్యం ధింసా ఆడి భజనలు ,తప్పెట గుళ్లు ,కోలాటం ప్రదర్శించి స్వామి పై భక్తిని ప్రదర్శించిరి .గాట్ రోడ్ పీఠం లో జరిగిన స్వామి రాదాయేత్రను ఎం ల ఏ పీజీవీర్ గణ బాబు మరియు వీ జె ఎఫ్ అధ్యక్షులు గంట్ల శ్రీను బాబు భక్త బృంద అద్వర్యం లో ప్రా రంభించిరి . సింహ గిరికి విచేయు చందన స్వామిలు కు ఎటువంటి ఇబ్బందులు కలగా కుండా ప్రత్యేక ఏర్పాట్లు దేవస్థా ఈ ఓ కే. రామచంద్ర మోహన్ గారి పర్యవేక్షణ సూచనలు తో దేవస్థాన సిబ్బంది భారీ ఎర్పాట్లు చేశారు.

## నాన్న వలన ప్రాణా హాని ఉంది ... కాపాడంటూ పిల్లలు పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు




ఎందుర్తి : మా నాన్న మా అమ్మను క్రికెట్ బ్యాట్‌తో తలపై కొట్టి అతి బయంకరంగా చంపేసాడు... మమ్మల్లి కూడ మానాన్న మా అమ్మను చంపిన తరహాలోనే చంపేస్తానని శపధం పలుకుతున్నాడు. తినడానికి తిండి పెట్టడం లేదు... చదువుకోవడానికి పీజులు కట్టడం లేదు... మా నాన్న మాకు నిలువ నీడ ఇవ్వడం లేదుని విశాఖపట్నం జిల్లా పెందుర్తి ప్రాంతానికి చెందిన మునస రాజేశ్వరీ కుమార్తె, కుమారుడు తన కుటుంబ సభ్యులు, మహిళ సంఘాల సహకారంతో తమకు తన తండ్రి నుంచి రక్షణ కల్పించలని కోరుతూ పెందుర్తి పోలీస్ స్టేషన్ నుంచి ర్యాలీ చేసుకుంటు దర్నా కేందం వద్దకు తరలి వేళ్లారు. అక్టోబరు 13 తేదిన మునస రాజేశ్వరీ అనే మహిళ తన భర్త మునస మహాలక్ష్మి చేతిలో హాత్యకు గురైయింది. ఇతను 80 రోజులు తరువాత జైలు నుంచి బెయిల్ విడుదల అయ్యాడు. ఈ విషయం తెలుసుకోని ఈయన కుమార్తె మునస స్వప్న సీత, కుమారుడు సాయి గుణవరుణ్ ఆదివారం ఉదయం తన తండ్రి ఇంటికి వేళ్లరు. తన తండ్రి మమ్మల్లి ఇద్దరిని చూడగానే అక్కున చేర్చు కోలేదు సరికదా ? మాపై డాడికి పాల్పడి, మీ అమ్మను చంపేసి నట్టే మిమ్మల్లి కూడ చంపేస్తాని బేదిరించి ఇంటి నుండి వేళ్ల గోట్టాడని పిల్లలిద్దరు రోదిస్తూ వివరించారు. బందువులు సహాకారంతో పెందుర్తిలో ర్యాలీ నిర్వహిస్తు, దర్న కొనసాగిస్తూన్నారు. తన తండ్రి నుంచి రక్షణ కల్పించమని ఈ పిల్లలు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మానవ హక్కుల సంఘం ప్రతినిధి సత్యవేణి, చింతాడ సూర్యం, ఎన్. అనిత, చైల్డు ప్రొటక్షను సంఘం నేతలు పాల్గొన్నారు.

DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

DSC + TET
SGT - & S A Social Group IV & Group VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414, 99666 99633

# రసాభసగా సాగిన జన్మభూమి

## - డిప్యూటీ ఛైర్మన్ రాకతో ప్రశాంతం



ఆలమూరు : మండల కేంద్రం, ఆలమూరులో సోమవారం ఉదయం గ్రామ సర్పంచ్ గంధం బంగారుబాబు అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. అధి కారులతో కార్యక్రమం జరుగుతుండగా ముఖ్య అతిధులుగా మొదటిగా ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి 12 గంటలు దాటిన తరువాత పాల్గొని పలు సంక్షేమ పథకాలు అందించడంలో జన్మభూమి కమిటీ పెత్తనం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలుపై మాట్లాడుతుండగా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఎమ్మెల్యే మధ్య వాగ్వాదాలు మిన్నుముట్టి రసాభసగా సాగుతున్న తరుణంలో సమాచారం తెలుసు కున్న శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పాల్గొని తనదైన శైలిలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు మంజూరు చేయటంలో ఇటు జన్మ భూమి కమిటీ సభ్యులకు, అధికార పార్టీ నాయకులకు, అటు ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి పలు హితోపదేశ వాక్యాలు చేసి ప్రశాంతతను నెలకొల్పారు. అనంతరం మధ్యాహ్నం పెదపళ్ల గ్రామంలో ఎంపిడిఓ నాతి బుజ్జి పర్యవేక్షణలో సర్పంచ్ ఉల్లూరి లక్ష్మీ సత్యనారాయణ అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఆయా గ్రామాలలో పలువురుకు రేషనుకార్డుల, చంద్రన్న భీమాపథకం బాండ్లు అందజేసి గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేసారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పశ్చిమగోదావరి జిల్లా ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు, ఎ.ఎమ్.సి. ఛైర్మన్ ఈదల సత్యనారాయణ చౌదరి (నల్ల బాబు), ఎంపిపి కొత్తపల్లి ధనలక్ష్మి, జెడ్‌పిటిసి దండంగి మమత, నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి.పాండురంగారావు, మండల ప్రత్యేక అధికారి ఎమ్.వి.వి. నాగభూషణం, తహశీల్దార్ కె.పద్మావతి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, ఏఓ కె.వి.ఎన్. రమేష్‌కుమార్ తదితర అధికారులతో పాటు ఎంపిటిసిలు, జన్మభూమి కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, వైయస్సార్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జొన్నాడలో పింగళి వెంకయ్య విగ్రహ శంకుస్థాపన చేసిన మంత్రి "కామినేని"

ఆలమూరు : ఆలమూరు మండల పరిధి జొన్నాడ పవిత్ర గోదావరి తీరాన పుష్కర ఘాట్ దగ్గర భారతదేశ జాతీయ పతాక రూపకర్త స్వతంత్ర సమరయోధులు పింగళి వెంకయ్య విగ్రహానికి సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామాత్యులు కామినేని శ్రీనివాసరావు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జొన్నాడ సర్పంచ్ చాపల రూతియ్య, ఉపసర్పంచ్ తాడి శ్రీనివాసరెడ్డి, తమలంపూడి రామకృష్ణారెడ్డి, పింగళి వెంకయ్య ట్రస్టు ప్రతినిధులు, భారతీయ జనతాపార్టీ కొత్తపేట నియోజక వర్గ ప్రతినిధులు, బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అబాకస్ పరీక్షలలో శ్రీ శారద విద్యార్థుల ప్రతిభ



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం విశ్వం ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో విశాఖపట్టణలో జరిగిన జిల్లా స్థాయి అబాకస్ పోటీలలో విశాఖ , శ్రీకాకుళం, తూర్పుగోదావరి మరియు విజయ నగరం జిల్లాల నుండి 43 పాఠశాలలు పాల్గొన్నాయి . తూర్పు గోదావరి జిల్లా అన్నవరం నుండి శ్రీ శారద విద్యాలయం విద్యార్థులు 80 మంది పాల్గొనగా వీరిలో 22 మంది విద్యార్థులు మొదటి, ద్వితీయ మరియు కన్సొలేషన్ బహుమతులు సాధించారని పాఠశాల కరెస్పాడెంట్ మార్నీడి.సత్య అర్జునరావు తెలిపారు. అబాకస్ నేర్చుకోవడం ద్వారా పిల్లలలో లాజికల్ థింకింగ్ పెరుగుతుందని మరియు పోటీపరీక్షలలో అర్థమేటిక్స్ ను సునాయాసంగా చేయగలరని చెప్పారు. ఈ విజయానికి కారణమమైన పిల్లలను, అధ్యాపక సిబ్బందిని పాటశాల డైరెక్టర్ కె.కృష్ణవర్మ, ప్రిన్సిపాల్ బోనగిరి.శ్రీనివాస్, పిఇటి కోళ్ళ.సూరిబాబు, ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు అభినందించారు .

# అక్రమ అరెస్టులకు నిరసనగా ఎమ్మార్పీయస్ నిరాహార దీక్ష



ఆలమూరు : ప్రజాస్వామ్యహితంగా గాంధేయ మార్గంలో దండోరా ఉద్యమాన్ని నడిపిస్తున్న మంద కృష్ణ మాదిగను ఉద్యమాన్ని అణచి వేయాలని రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్య మంత్రులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీయస్ జాతీయ కమిటీ పిలుపు మేరకు కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రం, ఆలమూరులో తహశీల్దారు కార్యాలయం వద్ద జిల్లా దండోరా కార్యదర్శి కొమ్ము నారాయుడు ఆధ్వర్యంలో సోమవారం ఒక రోజు నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మార్పీయస్ నాయకులు మాట్లాడుతూ అక్రమంగా అరెస్ట్‌చేసిన కృష్ణమాదిగను వెంటనే విడుదల చేయాలని ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్.సి. వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ఆమోదం చేయాలని డిమాండు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా దండోరా సీనియర్ నాయకుడు కాకిలేటి ఆశీర్వాదం, డివిజన్ నాయకులు యార్లగడ్డ సత్తిబాబు, గంధం యాకోబు, చదలవాడ మసేనురావు, ఆలమూరు, ఆత్రేయపురం రావులపాలెం మండలాల అధ్యక్షులు ఉండ్రాజవరపు పెద్దరాజు, ముప్పిడి రాజు, కాపా నాగరాజులతోపాటు లంక వెంకటరమణ, యార్లగడ్డ రాజబాబు, కొమ్మర సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా మరుగుదొడ్లుకు దారి ఏది ?



భీమినిపట్నం : మెయిన్ రోడ్ గంటస్తంభం వద్ద లక్షల రూపాయలతో ప్రజల సౌకర్యర్థం నిర్మించిన మరుగుదొడ్లు పబ్లిక్ వినియోగించుకునే వీలులేని విధంగా వీధి వ్యాపారుల అక్రమణలో చేరిపోయాయి కనీసం మరుగు దొడ్లుకు చేరుకోవడానికి కూడా చిన్నదారి వదల కుండా వ్యాపారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. ఇంత జరుగుతున్న జీ.వి.ఎం.సి. భీమిలి జోనల్ కార్యాలయం సిబ్బంది చోద్యం చూస్తున్నారు వీధి వ్యాపారులుకోసం జి.వి.ఎం.సి వారు. షాపులు ఏర్పాటు చేసింది.

కానీ వాటిని ఉప యోగించుకోకుండా ఇలా వ్యాపారాలు చెయ డం ద్వారా నిత్యం ట్రాఫిక్ అంతరాయం కలిగిన అధికారులు స్పందించడం లేదు దీనికి తోడు ఆటోలు ఇష్టారాజ్యంగా నచ్చిన చోట రోడ్ పై నిలపడం, వల్ల రోడ్ ప్రమాదాలకు కారకులు అవుతున్నారని ప్రజలు వాపోతున్నారు దీనిపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు



అచ్యుతాపురం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యలమంచిలి ఎమ్ఎల్ఏ పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. సోమవారం ఖాజీపాలెం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించటానికి జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రతిస్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేసారు. గర్భిణీ స్త్రీలకు శీమంతాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి చేకూరి శ్రీనివాసరాజు, జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, వైస్ ఎమ్‌పిపి రాజాన రమేష్ కుమార్, ప్రత్యేక అధికారి ఎన్.డి.మిల్టన్, మాజీ ఎఎమ్‌సి ఛైర్మెన్ జనపరెడ్డి నరసింగరావు, సర్పంచ్ పీలా తులసీరామ్, టిడిపి నాయకులు లాలం నాగేశ్వరరావు, దేశంశెట్టి శంకరరావు, గుడేల కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఆర్‌టిసి కార్మికులకు హయ్యర్ ఇపిఎఫ్ 1995 పింఛన్‌ను అమలుచేయాలి

విశాఖపట్నం : లోయర్ ఆప్షన్‌లో ఉన్న ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. ఉద్యోగులకు హయ్యర్ పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎన్.ఎం.యు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక, ఉపాధి శాఖామాత్యులు సంతష్‌కుమార్ గంగ్వార్‌ను కలిసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రివర్యలతో మాట్లాడుతూ రాష్ట్రంలో లోయర్ ఆప్షన్‌లో ఉన్న ఆర్‌టిసి ఉద్యోగులకు నెలకు కేవలం రూ. 2000 లు మాత్రమే వస్తుందని ఇపిఎఫ్ (ఎంప్లాయిస్ ఫ్యామిలి పింఛన్) 1995 ద్వారా అతి తక్కువ పింఛనం పొందుతున్న కార్మికులకు కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పు మాదిరిగా లోయర్ ఆప్షన్ పింఛన్ పొందుతున్న కార్మికులకు హయ్యర్ ఆప్షన్ పింఛన్ పొందుటకు మిగులు మొత్తంను కట్టించుకొని ఆర్‌టిసి కార్మికులకు ఈ సౌకర్యం కల్పించాలని కోరారు.

వినతి పత్రం తీసుకొన్న కేంద్రమంత్రి ఈ విషయంలో సానుకూలంగా వ్యవహరించి కార్మికులకు న్యాయం చేయగల రని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మరియు విశాఖ ఎంపి కంభంపాటి హరిబాబు, బిజెపి రాష్ట్ర శాసన సభాపక్ష నాయకులు, శాసన సభ్యులు విష్ణుకుమార్‌రాజు, ఎంఎల్‌సి మాధవన్, యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్య దర్శి పివివి మోహన్, సోమరాజు, జోనల్ కార్య దర్శి శ్రీనివాస్‌రాజు, జిల్లా కార్యదర్శి పిఎన్. రావు, ఎంవిఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరిపై ఎంతో ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న నిత్యా అన్నదాన పథకానికి రాజమహేంద్రవరంకు చెందిన కోరపాటి.అచ్యుత్ ప్రతీ సంవత్సరం జూన్ 26 వ తేదీన కోరపాటి.ప్రీతమ్ సాయి కృష్ణ పేరున అన్నదానం జరిపించుటకు రూ.1,01,116 లు ఆలయ ఇవో ఎమ్.జితేంద్ర,ఛైర్మెన్ ఐవి రోహిత్ లకు అందజేశారు.

# ఘనంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ అభినందన సభ



రావులపాలెం : కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ అభినందన సభ సోమవారం రావులపాలెంలో ఘనంగా నిర్వహించారు. కొత్తపేట నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి నియోజక వర్గ టిడిపి ఇన్‌చార్జ్ బండారు సత్యానందరావు సభాధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి యనమల రామకృష్ణుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హెూంశాఖామంత్రి నిమ్మకాయల చిన రాజప్ప, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, గనుల శాఖామంత్రి సుజయ కృష్ణ రంగారావు, అమలాపురం పార్లమెంటు సభ్యులు పండుల రవీంద్రబాబులు హాజరయ్యారు. రాష్ట్రానికి చెందిన ప్రముఖ టిడిపి నాయకులు ఈ సభకు హాజరుకావడంతో నియోజక వర్గ నేతలు భారీ ఎత్తున సన్మాన సభ ఏర్పాట్లు చేసారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఆత్రేయపురం మండలం, వెలిచేరు గ్రామానికి చెందిన వేగేశ్న చంద్రరాజు, వైస్ ఛైర్మన్‌గా వాసంశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతన పాలక మండలిని ఏర్పాటు చేసారు. ముందుగా పార్టీ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా టిడిపి నాయకులు, ప్రముఖులు, కార్యకర్తలు బైక్ ర్యాలీగా బాణా సంచా నడుమ స్థానిక మార్కెట్ యార్డు వద్ద ఏర్పాటు చేసిన అభినందన సభకు చేరుకున్నారు. ముఖ్య అతిధులుగా విచ్చేసిన నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద అరటి మార్కెట్ రావులపాలెం అని, రైతులు ఈ యార్డును రాష్ట్రంలో ఎవరూ ఉపయోగించుకోని విధంగా ఉపయోగించుకుంటున్నారని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రైతులకు, వ్యాపారస్తులకు అన్ని సౌకర్యాలతో మార్కెట్ యార్డును తీర్చిదిద్దిన ఘనత కేవలం తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రాబోయే బడ్జెట్‌లో వ్యవసాయానికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించినందుకు రైతు బాంధవుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చిన రాజప్ప మాట్లాడుతూ నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్ళే బాధ్యత నియోజక వర్గంలోని బండారు సత్యానందరావు, రెడ్డి సుబ్రహ్మణ్యంలపై ఉందని వారికి కార్యకర్తలు సంపూర్ణ సహకారాలు అందించి రాబోయే ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం రావడానికి కృషి చేయాలన్నారు. ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ ప్రభుత్వమే ప్రజలవద్దకు వెళ్ళాలనే నినాదంతో ఎన్‌టిఆర్ ప్రజా చైతన్య యాత్ర చేసారని, ప్రజల యొద్దకే పాలన అనేది తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఆ సందర్భముగానే జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, మంత్రి స్థాయి నుండి జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు వరకు ప్రజల యొద్దకే పాలనను తీసుకువెళ్ళి సమస్యల పరిష్కారానికి చిత్త శుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమన్నారు. యనమల తనదైన శైలిలో జన్మభూమిని అడ్డుకుంటున్న ప్రతిపక్ష నాయకులను సున్నితంగా చురకలు అంటించారు. ప్రతిపక్షం తన ఉనికిని కాపాడుకోడానికే జన్మభూమిని అడ్డుకోవడానికి మనుషులను పంపిస్తున్నారని, వీరెప్పుడూ ప్రజలయొద్దకు వెళ్ళి ప్రజల యోగ క్షేమాలకోసం పోరాడే వారు కారని ఎద్దేవా చేసారు. అనంతరం మంత్రులచే వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దంపతులను, పాలకవర్గాన్ని నాయకులు శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఛైర్మన్‌గా వేగేశ్న చంద్రరాజు, వైస్ ఛైర్మన్‌గా వాసంశెట్టి సత్యనారాయణ, డైరెక్టర్లుగా అద్దంకి వెంకటానందం, మద్దింశెట్టి వీర వెంకట సత్యనారాయణమూర్తి, కేతా శ్రీనివాసరావు, కర్రి వెంకట రామిరెడ్డి, పప్పుల సత్యనారాయణమూర్తి, దొమ్మేటి సురేష్ కుమార్, చిటికిన సత్యనారాయణ, నూకపెయ్యి ప్రసన్నకుమార్, శ్రీమతి గాడా రోజ, మహ్మద్ కరీమ్ మొహిద్దిన్, కోట్ల ప్రభాకర విశ్వేశ్వరరావు, బండారు శ్రీనివాసరావు, కోనాల వెంకట్రావు, తులా రాజు, శ్రీమతి మిద్దే అనూరాధ లు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ, ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి, ఎమ్మెల్సీలు చిక్కాల రామచంద్రరావు, మంతెన సత్యనారాయణ, పార్టీ కార్యనిర్వాహక కార్యదిర్శ డొక్కా నాథ్‌బాబు, గ్రంధాలయ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, డిసి ఎమ్ఎస్ ఛైర్మన్ కె.వి. సత్యనారాయణరెడ్డి, వాడపల్లి దేవస్థాన ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, జెడ్‌పిటిసిలు, ఎమ్‌పిటిసిలు, సర్పంచ్‌లు, అసెంబ్లి పరిశీలకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# 37 వార్డ్ పరిధిలో జన్మభూమి - మా ఊరు



విశాఖపట్నం: సోమవారం మధ్యాహ్నం 2:00 గంటల నుండి 37 వార్డ్ పరిధిలో గల బాపూజీనగర్ గ్రామం కమ్యూనిటీ హాల్‌లో జన్మభూమి మన ఊరు 5 వ విడత 7 వ రోజు జరిగినది. ఈ కార్యక్రమం నకు 37 వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు జన్మ భూమి కమిటీ సభ్యులు ఐయిన గంకల అప్పారావు అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమంలో ముందుగా ప్రజలతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం టెలీకాన్ఫెరెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని వినిపించారు. అనంతరం గంకల అప్పారావు మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి విషయమై ప్రస్థావించారు .రైతు సంక్షేమమే రాష్ట్ర సంక్షేమం గాతలచి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు , సాగు - తాగు ఉంటెనే మనం అభివృద్ధి కాగలమనితెలిపారు, 24 వేల కోట్ల రుణమాఫీ తో రైతన్నలకు అండాగా నిలిచిన ఏకైక ప్రభుత్వం మన ప్రభుత్వం అని తెలిపారు. జన్మభూమి కార్యక్రమంలో భంగంగా 5 లక్షల పంట కుంటలు జాతికి అంకితం చేసారు ఇంకా దేశంలో నే భూసార పరీక్షలలో మొదటి స్థానంలో ఉన్నాము అని తెలియ జేసారు. పోలవరం ఎత్తిపోతలపథకం ద్వారా ప్రతి రైతుకు పంట భూములకు నీటి సమస్య లేకుండా చేయటానికి మరియు నదులను అనుసంధానం చేయటానికి చేసిన కృషిని కొనియాడారు. నారా చంద్రబాబు నాయుడు మన రాష్ట్రా నికే గర్వ కారణ మని అందుకు అయన చేస్తున్న కృషి మనం అందరం అభినందించాలి అయన చేస్తున్న నిర్విరామ నిరంతర కృషికి 2019 ఎన్నికలలో మనం ఓటు వేసి గెలిపించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో జన్మ భూమి కమిటీ సభ్యులు , జి.వ్.ఎం.సి సిబ్బంది , డ్వాక్రా మహిళలు, గ్రామం సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్ని కార్యక్రమాన్ని జయప్రదం చేసారు .

# రణమా?.. సయోధ్యా?

చిత్రభాను









భారీ బడ్జెట్ సినిమాల విడుదలంటే ఒక రకంగా థియేటర్ల మీద దండయాత్ర లాంటిదే. తొంభై శాతం థియేటర్లు ఆ సినిమాలకే బుక్ అయిపోతాయి. సినిమా టాక్‌తో సంబంధం లేకుండా స్టార్స్‌పై ఉన్న క్రేజ్‌ను ఓపెనింగ్స్ రూపంలో క్యాష్ చేసేసుకుంటారు. ఈ సంక్రాంతి పండుగకు కూడా కొన్ని పెద్ద సినిమాలు దండయాత్రకు రెడీ అయిపోయాయి. ఇందులో మొదటగా వస్తున్నది పవన్ కల్యాణ్ అజ్ఞాతవాసి కాగా.. రెండో సినిమా బాలయ్య జైసింహా. ఆ వెంటనే సూర్య గ్యాంగ్ కూడా రంగంలోకి దిగుతోంది. ఈ నేపథ్యంలో ఈ మూడు పెద్ద సినిమాలకు థియేటర్ల అంశంలో సయోధ్య కుదురుతుందా? లేక వివాదమేమైనా రగులుతుందా? అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. సహజంగానే ఇద్దరు స్టార్ హీరోల సినిమాలు బాక్స్ ఆఫీస్ వద్ద సందడి చేస్తున్నాయంటే.. ఇద్దరిలో ఎవరి సత్తా ఎంతన్న పోలికలు తేవడం సహజం. ఓపెనింగ్ కలెక్షన్స్.. వీకెండ్ కలెక్షన్స్.. ఇలా ప్రతీ దానితో ముడిపెట్టి ఇరు హీరోల బలబలాలను లెక్క కట్టే ప్రయత్నం చేస్తారు. ఆ లెక్కల్లో తగ్గొద్దంటే కావాల్సినన్ని థియేటర్లు చేతిలో ఉండాలి. టఫ్ ఫైట్..: పవన్ కల్యాణ్ అజ్ఞాతవాసి సినిమా జనవరి 10వ తేదీన వస్తోంది. రెండు రోజుల పాటు ఈ సినిమాకు పోటీనే లేదు. దాదాపు అన్ని థియేటర్లలో ఇదే సినిమాను ప్రదర్శించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాబట్టి ఆ రెండు రోజుల్లో భారీ కలెక్షన్స్ పక్కా. కానీ జనవరి 12వ తేదీన బాలయ్య జైసింహా విడుదలవుతుండటంతో.. ఆ సినిమాకు కూడా భారీగా థియేటర్లు కావాల్సి వచ్చింది. చేదు నిజం: ఎక్కడ ఆ పూనకం?.. పవన్-త్రివిక్రమ్ 'మమా' అనిపించేశారా!.. జైసింహా కూడా తగ్గట్లేదు: రాజకీయ పరంగాను బాలయ్యకు అండ ఉండటంతో జైసింహాకు కూడా భారీ సంఖ్యలోనే థియేటర్లు ఖరారు చేసే పనిలో పడ్డారు. అజ్ఞాతవాసికి ఏమాత్రం తగ్గని రీతిలో తమ సినిమా విడుదల ఉండాలని నిర్మాత సి.కల్యాణ్ కూడా ఆశిస్తున్నారు. కాబట్టి ఈ సినిమాకు కూడా ఎక్కువ సంఖ్యలోనే థియేటర్లు దక్కే అవకాశం ఉంది. 'గ్యాంగ్' విషయమేంటి?: పవన్-బాలయ్య మధ్యలో సూర్య. ఈ సంక్రాంతికి ఇలాగే తయారైంది పరిస్థితి. ఇద్దరు తెలుగు స్టార్ హీరోల సినిమాల మధ్య సూర్య నటించిన 'గ్యాంగ్' కూడా విడుదలకు సిద్దమైంది. యువీ క్రియేషన్స్ లాంటి బ్యానర్, అల్లు అరవింద్ లాంటి నిర్మాత అండ ఉండటంతో.. ఈ సినిమాకు కూడా చెప్పుకోదగ్గ సంఖ్యలోనే థియేటర్లు దక్కే అవకాశం ఉంది. పైగా యువీ సంస్థకు కొన్ని సొంత థియేటర్లు కూడా ఉండటం కలిసొచ్చే అంశం. 'రంగులరాట్నం'..: ఇక నిన్నమొన్నటి దాకా అసలు సంక్రాంతి బరిలో లేని 'రంగుల రాట్నం' కూడా అనూహ్యంగా బరిలో దిగింది. నిర్మాత నాగార్జున సినిమాను సంక్రాంతి బరిలో దించాలనుకోవడం పెద్ద రిస్క్ అని చాలామంది అభిప్రాయపడుతున్నప్పటికీ.. ఆయన మాత్రం తగ్గట్లేదు. 'హలో'సినిమా తీవ్ర నష్టాల్ని మిగల్చడంతో.. రంగులరాట్నంతో దాన్ని భర్తీ చేసుకోవాలని భావిస్తున్నారు. ఈ సినిమా కోసం తగినన్ని స్క్రీన్స్ సిద్దం చేసే పనిలో నాగార్జున నిమగ్నమయ్యారు. సర్దుబాటు చేసుకుంటారా? ఇన్నేసి సినిమాలు ఒకేసారి విడుదలవుతుండటంతో థియేటర్ల సర్దుబాటు పైనే అందరి ద ృష్టి నిలిచింది.

ఈ నాలుగు సినిమాల నిర్మాతలు సయోధ్యతో థియేటర్లను సర్దుబాటు చేసుకుంటారా?.. లేక తమ సినిమాకు అన్యాయం చేశారంటూ ఎవరైనా రచ్చకెక్కుతారా? అన్నది చర్చనీయాంశంగా మారింది.

అందులోనూ పవన్, బాలయ్య సినిమాల విషయంలో ఎవరికి థియేటర్లు తగ్గినా.. అటు ఫ్యాన్స్, ఇటు నిర్మాతలు వూరుకునే ఛాన్స్ లేదు కాబట్టి.. ఈ గండం ఎలా గట్టెక్కుతారో చూడాలి.

# దొరికిపోయిన పూనమ్

## అడ్డంగా బుక్ చేసిన 'కత్తి'...







పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇష్యూలో ఆయన అభిమానులకు, కత్తి మహేష్ మధ్య కొన్ని రోజులుగా వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. కత్తి మహేష్ నేరుగా పవన్ కళ్యాణ్ సినిమాలను, రాజకీయాలను టార్గెట్ చేస్తుండటంతో ఫ్యాన్స్ కత్తిని టార్గెట్ చేస్తున్నారు. పవన్ మహేష్ మధ్యలో పూనమ్ కౌర్ అయితే మధ్యలో హీరోయిన్ పూనమ్ కౌర్ కల్పించుకుని కత్తిని తప్పుబట్టడంతో వివాదం మరింత ముదిరింది. ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసిన కత్తి..... పవన్ కళ్యాణ్-పూనమ్ కౌర్ మీద ఎవరూ ఊహించని ప్రశ్నలు సంధించిన సెన్సేషన్ క్రియేట్ చేశారు. పవర్ స్టార్‌కు మద్దతు ఇచ్చిన కారణంగా కత్తి మహేష్ తనను దారుణంగా టార్గెట్ చేయడంతో పూనమ్ కౌర్ పవన్ సాయం కోరింది. ఆమె ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ.... ఈ పరిస్థితి నుంచి పవన్ కళ్యాణ్ తనను బయటపడేయాలని, స్పందించాలని ట్వీట్ చేసింది. అయితే ఆ ట్వీట్స్ వెంటనే డిలీట్ చేసింది. ఇలా చేయడంతో పూనమ్ కౌర్ దొరికిపోనట్లయింది. ఆమె వాటిని డిలీట్ చేయక ముందే స్క్రీన్ షాట్స్ తీసిన కత్తి...... తన ట్విట్టర్ పేజీ ద్వారా బయట పెట్టారు.

అడ్డంగా బుక్ చేసిన కత్తి పూనమ్ కౌర్ తన ట్వీట్లను తొలగించేందుకు కారణమైన పరిస్థితులు ఏంటి? అని ప్రశిస్తూ..... ఆమెను సోషల్ మీడియా వేదికగా అడ్డంగా బుక్ చేశారు కత్తి మహేష్. పూనమ్ కౌర్‌కు మద్దతు ఇస్తున్నాను ఈ వ్యవహారం నుంచి తనను పవన్ కళ్యాణ్ బయటపడేయాలని పూనమ్ కౌర్ కోరడాన్ని తాను స్వాగతిస్తున్నానని, ఈ విషయంలో తన మద్దతు తెలుపుతున్నానని కత్తి మహేష్ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. మొదటి ప్రశ్న సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసిన కత్తి పూనమ్ కౌర్‌కు 6 ప్రశ్నలు సంధించిన సంగతి తెలిసిందే.

మీకు బ్రాండ్ అంబాసిడర్ గా పదవి ఎవరి వలన వచ్చింది? అని మహేష్ కత్తి మీడియా ముఖంగా ప్రశ్నించారు. రెండో ప్రశ్న తిరుమలలో పవన్ కళ్యాణ్ తో పాటు నిలబడి ఒకే గోత్ర నామాలతో మీరు పూజ ఎందుకు చేయించుకున్నారు? మూడో ప్రశ్న పవన్ కళ్యాణ్ మోసం చేశాడనే బాధతో మీరు ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తే మిమ్మల్ని కాపాడింది ఎవరు? మీరు ఉన్న ఆసుపత్రి ఏమిటి? ఆ బిల్స్ కట్టింది ఎవరు? నాలుగో ప్రశ్న పవన్ కళ్యాణ్ గారు మీ అమ్మగారిని కలిసి ఏం ప్రామిస్ చేశారు? ఇప్పటి వరకు అది నెరవేరిందా? లేదా? ఐదో ప్రశ్న దర్శకుడు త్రివిక్రమ్ అంటే మీకు ఎందుకు అంత కోపం? ఆరో ప్రశ్న క్షుద్ర మాంత్రికుడు నరసింహం క్షుద్ర పూజ చేసినపుడు..... త్రివిక్రమ్, పవణ్ కళ్యాణ్ తో కలిపి అక్కడ మీరు ఏం చేశారో చెప్పగలరా? ఈ ఆరు ప్రశ్నలకు నా వద్ద ఆధారాలు ఉన్నాయి? నేను సంధించిన ఈ ఆరు ప్రశ్నలకు నా వద్ద ఆధారాలు ఉన్నాయి.

ఇక్కడికి పూనమ్ కౌర్ వచ్చి ఉంటే వాటిని బయటపెట్టే వాడిని... కానీ ఆమె రాలేదు. సమయం వచ్చినపుడు వీటికి తగిన ఆధారాలను బయట పెడతాను అని మహేష్ కత్తి తెలిపారు.

# 'భాగమతి' ట్రైలర్

## ఒళ్లు గగుర్పొడిచేలా అనుష్క



బాహుబలి తర్వాత అనుష్క నటిస్తున్న చిత్రం భాగమతి. అరుంధతి, రుద్రమదేవి, బాహుబలి చిత్రాల్లో అనుష్క నటించిన తీరు అందర్నీ అబ్బురపరిచింది. ఆయా సినిమాల్లో అనుష్క చేసిన పాత్రలకు ఏ మాత్రం తీసిపోకుండా 'భాగమతి'లో ఆమె పాత్ర ఉండబోతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ యువి క్రియేషన్స్ వారు విడుదల చేశారు. తాజాగా విడుదలైన 'భాగమతి' ట్రైలర్లో అనుష్క పెరార్మేన్స్ ఒళ్లు గగుర్పొడిచే విధంగా ఉంది. ఇందులో ఆమె నటించిన తీరు, బాడీ లాంగ్వేజ్ అనుష్క గత సినిమాల కంటే భిన్నంగా అదుతేంగా ఉంది. ఇది భాగమతి అడ్డా... 'ఎవడు పడితే వాడు రావడానికి ఇదేమైనా పశువుల కొట్టమా? భాగమతి అడ్డా... లెక్క తేలాలి. ఒక్కడినీ పోనివ్వను' అంటూ అనుష్క చెప్పే డైలాగులు, కోపంతో ఊగిపోతూ ఆమె పెరార్మేన్స్ సూపర్బ్ అనేలా ఉన్నాయి. బాహుబలిని మించిపోయే పెరార్మేన్స్ ఇప్పటి వరకు అనుష్క కెరీర్లో పెరార్మేన్స్ పరంగా చెప్పుకోదగ్గ చిత్రాలు అరుంధతి, రుద్రమదేవి, బాహుబలి చిత్రాలు. అయితే 'భాగమతి' ట్రైలర్ చూస్తే వాటన్నింటినీ మించి పోయేలా ఉంటుందని స్పష్టమవుతోంది. చంచల ఐఏఎస్... భాగమతి రెండు పాత్రల్లో అనుష్క ఈ చిత్రంలో అనుష్క ఒక పాత్రలో ఐఏఎస్ ఆఫీసర్ చంచలగా, మరో పాత్రలో 'భాగమతి'గా కనిపించబోతోందని తెలుస్తోంది. అయితే భాగమతి అనేది ఆత్మ రూపంలో చంచలను ఆవహిస్తుందని ట్రైలర్ చూస్తుంటే స్పష్టమవుతోంది. భాగమతి అడ్డాకు వెళ్లడంతో అసలు కథ మొదలు కొందరు స్వార్థ పరులు ఐఏఎస్ ఆఫీసర్ చంచలను అక్రమ కేసులో ఇరికించి జైలు పాలు చేస్తారని, ఆ తర్వాత ఆమెను ఓ పాడుపడ్డ పాతకాలం నాటి ప్యాలెస్‌కు తరలిస్తారని, అక్కడే భాగమతి ఆత్మ చంచలను ఆవహిస్తుందని.... ఆ తర్వాత జరిగే సన్నివేశాలు ఆసక్తికరంగా ఉంటాయని తెలుస్తోంది. కొత్త కోణం ఏమైనా ఉంటుందా? 'భాగమతి' ట్రైలర్ చూస్తుంటే.... గతంలో అనుష్క చేసిన 'అరుంధతి' ఛాయలు కొన్ని కనిపిస్తున్నాయి. అలాంటి కథే అయితే అనుష్క అసలు ఒప్పుకుని ఉండేది కాదు. కథలో కొత్తదనం ఉంటుంది కాబట్టే ఆమె ఈ ప్రాజెక్టుకు కమిటైందనే వార్తలు వినిపిస్తున్నాయి.



# నాకు పెళ్లైంది.. కత్రినా సంచలన కామెంట్స్

పొడుగు కాళ్ల సుందరి కత్రినా కైఫ్‌ను గతేడాది వరుస పరాజయాలు పలకరించాయి. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన 'బార్ బార్ దేఖో', 'జగ్గా జాసూస్' బాక్స్ ఆఫీస్ వద్ద బోల్తా కొట్టాయి. అయితే బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్‌తో చేసిన తాజా చిత్రం 'టైగర్ జిందా హై' బ్లాక్‌బస్టర్‌గా నిలవడంతో కత్రినా కెరీర్ మళ్లీ పట్టాలెక్కినట్లే కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో కత్రినా తన సినిమాలు, వ్యక్తిగత విషయాలపై పలు ఆసక్తికర విషయాలు మీడియాతో పంచుకున్నారు. ఆ విశేషాలు ఆమె మాటల్లోనే.. ఒక స్టేజ్ వచ్చాక.. జీవితంలో పెళ్లి చేసుకుని పిల్లల్ని కనాల్సిన సందర్భం వస్తుంది. ఆ సమయంలో కెరీర్ వెనుకబడిపోతుంది. ఎందుకంటే ఆ సమయంలో మనం కుటుంబానికే ప్రాధాన్యం ఇస్తాం. జీవితం మిక్స్ అండ్ మ్యాచ్‌లా ఉంటుంది. మరీ ఇంత హాట్ గానా ? మాల్దీవుల్లో ప్రేమ జంట రచ్చ ! వివాహమైందనే భావిస్తున్నా..: పెళ్లి విషయానికొస్తే.. నేనిప్పటికీ నాకు వివాహమైందనే భావిస్తాను. ఎందుకంటే ప్రస్తుతం నాకు సినిమాలే జీవితం. జీవితంలో పెళ్లి అనేది ఓ భాగం కావాలి. అంతేకానీ వచ్చే వ్యక్తి కోసం మనల్ని మనం కోల్పోకూడదు. కెరీరే ముఖ్యం..: హీరో రణ్‌బీర్-కత్రినాకు మధ్య కొన్నాళ్లు ప్రేమ వ్యవహారం నడిచిన సంగతి తెలిసిందే. రెండేళ్ల క్రితం వీరిద్దరు బ్రేకప్ చెప్పేశారు. పెళ్లి గురించి అడిగితే.. ఇప్పటికైతే ఆ ఆలోచన లేదని, తనకు కెరీరే ముఖ్యమని కత్రినా చెబుతున్నారు. టైగర్ జిందా హై: సల్మాన్ ఖాన్-కత్రినా కైఫ్ కాంబినేషన్‌లో వచ్చిన 'టైగర్ జిందా హై' బాక్సాఫీసు రికార్డులు తిరగరాస్తోంది. ఇప్పటికే రూ.300కోట్ల పైచిలుకు కలెక్షన్స్ ఈ సినిమా కొల్లగొట్టింది.

# సిగరెట్ల తయారీ ఆపేస్తున్నాం..

## ప్రముఖ కంపెనీ సంచలన ప్రకటన..!




లండన్: ఇకపై క్రమంగా సిగరెట్ల తయారీ నిలివేయనున్నట్టు అమెరికాకి చెందిన ప్రముఖ పొగాకు ఉత్పత్తుల కంపెనీ ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ (పీఎంఐ) ప్రకటించింది. తొలుత బ్రిటన్‌లో సిగరెట్ల అమ్మకాన్ని నిలిపివేసి... వాటి స్థానంలో పొగ రహిత ఈ-సిగరెట్లను ప్రవేశపెట్టనున్నట్టు కంపెనీ తెలిపింది. ఈ కంపెనీ తయారు చేసే మోర్ల్‌బోరో సిగరెట్ బ్రాండుకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గిరాకీ ఉంది. అమెరికా సహా దాదాపు 180కి పైగా దేశాల్లో పీఎంఐ సిగరెట్ వ్యాపారాలు కొనసాగుతున్నాయి. కాగా సిగరెట్లు మానివేయాలంటూ బ్రిటన్‌లోని వినియోగదారులను ప్రోత్సహించేలా ఫిలిప్ మోరిస్ ఓ వెబ్సైట్ కూడా ప్రారంభించడం విశేషం.

# ఎయిర్‌టెల్ కస్టమర్లకు శుభవార్త




ముంబై: జియో బాటలోనే మరికొన్ని కంపెనీలు పయనిస్తున్నాయి. నూతన సంవత్సరం సందర్భంగా జియో కొన్ని ప్లాన్లపై రూ. 60 తగ్గించింది, మరికొన్నింటిపై అదనపు డేటా పెంచింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌టెల్ కూడా తన ప్రీపెయిడ్ ప్లాన్లను మార్పు చేసింది. రూ.448, రూ.509 ప్లాన్లలో కాలపరిమితితో పాటు అదనపు డేటాను పెంచింది. రూ.448 ప్లాన్‌పై ప్రస్తుతమున్న 70 రోజుల కాలపరిమితిని 82రోజులకు పెంచింది. ప్రస్తుతమున్న 70జీబీ డేటాని, 82జీబీకి సవరించింది. అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు రోజుకు 100 ఎస్సెమ్మెస్‌లు యథావిథిగా వర్తిస్తాయి. రూ.509 ప్లాన్‌లో ఉన్న 84 రోజుల కాలపరిమితిని 91 రోజులకు పెంచింది. అంతేకాదు ఈ ప్లాన్‌లో 84 జీబీ డేటాని, 91 జీబీ డేటాకు సవరించింది. రూ.448లో ఉన్న సదుపాయాలే ఈ ప్లాన్‌లోనూ వర్తిస్తాయి.

# జివిఎంసి గ్రీవెన్సుకు 35 ఫిర్యాదులు

విశాఖపట్నం: జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 35 ఫిర్యాదులు అందాయి. చీఫ్ సిటీప్లానర్ డి.విద్యుల్లత ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 35 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 35 ఫిర్యాదులు అందాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబంధించి 14, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి ఒకటి, ప్రధానఇంజనీరు విభాగానికి సంబంధించి 2, యుసిడి విబాగానికి సంబంధించి ఒకటి, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 7, ఇతరులకు సంబంధించి 10 పిర్యాదులు అందాయి.

# తొలి టెస్ట్ సఫారీలదే!




కేప్‌టౌన్: భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ దక్షిణాఫ్రికా ఒక రోజు ఆట మిగిలి ఉండగానే.. 72 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో జరిగిన సీనే రెండో ఇన్నింగ్స్‌లోనూ రిపీట్ అయింది. సఫారీ పేసర్ల ధాటికి భారత బ్యాట్స్‌మెన్లు డ్రెస్సింగ్ రూం బాటపట్టారు. రెండు ఇన్నింగ్స్‌లోనూ భారత బౌలర్లు అద్భుతంగా రాణించినా.. బ్యాట్స్‌మెన్ మాత్రం పరుగులు సాధించడంలో చేతులెత్తే శారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 286 పరుగులు చేసి ఆలౌట్ అయింది. కాగా తొలి ఇన్నింగ్స్‌లో భారత టాప్‌ఆర్డర్ ఆటగాళ్లు ఘోరంగా విఫలం కావడంతో భారత్ 209 పరుగులకే 10 వికెట్లు కోల్పోయి సఫారీలకు 77 పరుగుల ఆధిక్యాన్ని ఇచ్చింది. ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా 130 పరుగలకి ఆలౌట్ అయి.. భారత్‌కు 208 పరుగల లక్ష్యాన్ని ముందుంచింది.

అయితే సఫారీలు తమ ముందుంచిన 208 పరుగుల టార్గెట్‌ను చేరుకోవడంతో భారత ఆటగాళ్లు ఘోరంగా విఫలమయ్యారు. ఓపెనర్లు ధవన్(16), విజయ్(13) 30 పరుగుల వద్ద పెవిలియన్ చేరారు. చతేశ్వర్ పుజారా 4 పరుగులు మాత్రమే చేసి మోర్కెల్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్ అయ్యాడు. ఈ నేపథ్యంలో రాణిస్తారని భావించిన విరాట్(28), రోహిత్(10), హార్ధిక్(1) ఒకొక్కరిగా ఔట్ అయ్యారు. అయితే టీబ్రేక్ ముందు కీపర్ బ్యాట్స్‌మెన్ సాహా రబడా బౌలింగ్‌లో ఎల్‌బీడబ్ల్యూ అయ్యాడు.

అప్పటికే బ్యాటింగ్ చేస్తున్న అశ్విన్, భువనేశ్వర్‌తో కలిసి జట్టును ఆదుకొనే ప్రయత్నం చేశాడు. 53 బంతులు ఆడిన అశ్విన్ ఐదు ఫోర్లు బాది 37 పరుగులు చేసి ఔట్ అయ్యాడు. అదే ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన షమీ, బుమ్రా వరుస బంతుల్లో పెవిలియన్ చేరారు. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో భారత జట్టు 135 పరుగులు చేసి అలౌట్ అయింది. 72 పరుగుల తేడాతో ఈ మ్యాచ్‌ను కైవసం చేసుకున్న దక్షిణాఫ్రికా మూడు టెస్ట్‌ల సిరీస్‌లో 1-0 తేడాతో లీడ్‌లో ఉంది. ఈ మ్యాచ్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన ఫిలాందర్‌కి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డ్ దక్కింది.

# అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయాల టెన్నిస్ పోటీలలో

## టోర్నమెంట్ విజేతగా ముంబాయి 'వర్సిటీ జట్టు




విశాఖపట్నం: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా గత మూడు రోజులుగా జరుగుతున్న అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయం మహిళా టెన్నిస్ పోటీలు సోమవారంతో తేది 08-01-2018 తో ముగిశాయి. పోటీలలో చివరోజైన సోమవారం గీతం టెన్నిస్ మైదానంలో జరిగిన ఫైనల్స్‌లో ముంబాయి జట్టు విజయం సాధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది.ద్వితీయ స్థానం ఎస్ఆర్ఎమ్ విశ్వవిద్యాలయానికి, తృతీయ స్థానం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి, నాలుగవస్థానం పూణె సావిత్రిబాయి పూలే జట్టుకు లభించాయి.

పోటీల ముగింపు సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి విశాఖ జిల్లా ఎస్.పి.రాహుల్ దేవ్ వర్మ ముఖ్యఅతిధిగా హజరై విజేతలకు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో గీతం ఇన్‌స్టిట్యుట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మిప్రసాద్, గీతం స్పోర్ట్సు బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు, మహిళా టెన్నిస్ క్రీడాకారిణులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ భారత్‌పై ప్రజల్లో మరింత అవగాహన కల్పించండి

విశాఖపట్నం : జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం భారత ప్రధాని నరేంద్ర మోది ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఎవరికివారు స్వచ్ఛందంగా అమలుచేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ స్వచ్ఛ భారత్‌పై ప్రజలల్లో మరింత అవగాహన కల్పించేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని కేంద్ర పెట్రోలియం శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ పిలుపునిచ్చారు. సోమవారం విశాఖ పర్యటనలో భాగంగా విచ్చేసిన మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌కు ప్రముఖ సినీ హాస్యనటుడు అంబటిశ్రీనివాసు రూపొందించిన 'మన భారత్ మన అందరి అమ్మ స్వచ్ఛ భారత్ ' షార్టు ఫిల్మ్ ప్రకటనను కేంద్ర మంత్రికి చూపించారు. ఇది చూసిన కేంద్ర మంత్రి తన సంతోషాన్ని వ్యక్తంచేశారు. ముఖ్యంగా ఈ ప్రకటనలో మన అమ్మ 9 నెలలు మోసి మనకు జన్మనిస్తుంది. కాని మన భూమాత మనల్ని చిరుకాలం వరకు మోస్తుంది అన్న సందేశం బాగానచ్చిందని కేంద్ర మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ యువతలో స్వచ్ఛ్ భారత్‌పై యాడ్‌ఫిల్మ్‌ల రూపంలో అవగాహన కల్పిస్తున్న అంబటి శ్రీనివాసుకు అభినందనలు తెలియజేస్తున్నానని అలాగే ఒరిస్సాలో కూడా వారి భాషలో ఇటువంటి కార్యక్రమాలు చేయాలని ఆయన సూచించారు. అనంతరం 'మన భారత్ మన అందరి అమ్మ స్వచ్ఛ భారత్ 'గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపి కె. హరిబాబు మాట్లాడుతూ ప్రతి యువతీ యువకులు అంబటి శ్రీనివాసును స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛ భారత్‌ను అవగాహనను కల్పించేలా ముందుకు రావాలని కోరారు. అనంతరం ఎంఎల్‌సి పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ మన విశాఖ ప్రాంతానికి చెందిన అంబటి శ్రీనివాసు తెలుగు సినీమాలలో హాస్యనటుడుగా, క్యారెక్ట్ ఆర్టిస్టుగా ఎన్నో పాత్రలు పోషిస్తు సమాజ సేవలో భాగంగా స్వచ్ఛ భారత్ పట్ల ఉన్న శ్రద్ధతో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం గర్వించదగిన విషయం అన్నారు. అంబటి శ్రీనివాసుకు ప్రతిఒక్కరూ తమతమ సహాయసహకారాలు అందిస్తు దీనిలో భాగస్వామ్యులు కావాలని ఎంఎల్‌సి మాధవ్ కోరారు. అంబటి శ్రీనివాసు మాట్లాడుతూ సమాజంలో ప్రతిఒక్కరూ ఎవరికివారుగా ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నారని ఇందులో భాగంగా దేశ సేవకై తాను ఈ స్వచ్ఛ భారత్‌ను ఎంచుకున్నానన్నారు. ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లో ఇప్పటివరకు 99 అవగాహన సదస్సులు నిర్వహించామని స్కూల్స్, కాలేజీలు, నిర్వహించి పిల్లలకు స్వచ్ఛభారత్‌పై అవగాహన కల్గించామన్నారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ కోరినవిధంగా మన తెలుగు రాష్ట్రాలతోపాటు ప్రక్కరాష్ట్రమైన ఒరిస్సాలో కూడా ఈ కార్యక్రమాల్ని చేపడాతనని హామీఇచ్చారు. తనను అన్ని విధాలా మొదటినుంచి ప్రోత్సాహిస్తున్న ప్రముఖ సినీహీరో అక్కినేని నాగార్జునకు, జిల్లామంత్రివర్యులు గంటా శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒరిస్సా బిజెపీ నాయకులు బి. పూర్ణచంద్రరావులతోపాటు నగరానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.



# మాధవదార పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవాల క్రీడా ట్రోఫీ ఆవిష్కరణ

## స్వర్ణోత్సవాలకు హాజరు కావాల్సిందిగా హెూం మంత్రికి ఆహ్వానం



విశాఖ సిటీ: జివిఎంసీ మాధవధార పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సావాలు ఈ నెల 29,31 పిబ్రవరి 1వ తేదిన ఘనంగా నిర్వహించనున్న క్రీడల ట్రోఫిని అదివారం విశాఖ ఎయిర్‌పోర్టులో రాష్ట్ర హెూం శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అవిష్కారించారు.

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సావాల కమిటి ఛైర్మన్ సనపల బంగారురాజు మాట్లాడుతూ స్వర్ణోత్సావాల ప్రారంభానికి అహ్వానించారు. ఉత్సావాలను ఘనంగా నిర్వహించేందుకు క్రీడల కమిటి, వేదిక అలంకరణ, అహ్వన కమిటిలను ఎర్పాటు చేయ్యనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సనపల పాండురంగారావు, పూజారి ఉదయ్‌కుమార్, గొండు అచ్యుతరావు, సనపల రవికుమార్, మూల రాము, చక్రవర్తి, కర్రి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ధోని రికార్డు బద్దలు

హైదరాబాద్: కేప్‌టౌన్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహా అరుదైన రికార్డుని సాధించాడు. టీమిండియా తరఫున ఒక టెస్టులో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న వికెట్ కీపర్‌గా ధోని రికార్డుని అధిగమించాడు. కేప్ టౌన్ టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో ఐదు క్యాచ్‌లు అందుకున్న సాహా.. రెండో ఇన్నింగ్స్‌లోనూ ఐదు క్యాచ్‌లు అందుకున్నాడు. తద్వారా పది వికెట్లను పడగొట్టడంలో భాగస్వామ్యం సాధించిన తొలి వికెట్ కీపర్‌గా అరుదైన ఘతన సాధించాడు. 2014-15 సీజన్‌లో మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టులో టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని వికెట్ కీపర్‌గా 9 మంది బ్యాట్స్‌మెన్‌ను పెవిలియన్ చేర్చాడు. ఇదిలా ఉంటే కేప్ టౌన్ వేదికగా సొంతగడ్డపై భారత్‌తో జరిగిన తొలి టెస్టులో ఆతిథ్య దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 130 పరుగులకే ఆలౌటైంది. వర్షం కారణంగా మూడో రోజు ఆట రద్దు అయిన నేపథ్యంలో నాలుగో రోజైన సోమవారం ఓవర్ నైట్ స్కోరు 65/2తో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన దక్షిణాఫ్రికా భారత పేసర్ల ధాటిగా వరుసగా వికెట్లను కోల్పోయింది. నాలుగో రోజు ఆటలో డివిలియర్స్ (35), కేశవ్ మహారాజ్ (15) మినహా మరే బ్యాట్స్‌మెన్ రెండంకెల స్కోరు చేయలేదు.

అలా వచ్చి ఇలా ఔటయ్యారు. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా 41.2 ఓవర్లకు గాను 130 పరుగులు చేసి ఆలౌటైంది. దీంతో తొలి ఇన్నింగ్స్‌లో 77 పరుగుల ఆధిక్యం కలుపుకుని కోహ్లీసేనకు 208 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్దేశించింది. భారత బౌలర్లలో షమీ, బుమ్రా చెరో 3 వికెట్లు తీసుకోగా... భువీ, పాండ్యా తలో 2 వికెట్లు తీసుకున్నారు. తొలి ఇన్నింగ్స్‌లోనూ ఈ నలుగురు బౌలర్లకు వికెట్లు దక్కాయి. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ భారత్ తరఫున నలుగురు ఫాస్ట్ బౌలర్లు కనీసం ఒక వికెట్‌నైనా తమ ఖాతాలో వేసుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం.




VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com